విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 04-05-2025 | సంపుటి : 11 | సంచిక : 103 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ

### ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రాబు
### ఎపి అభివృద్ధిలో బాగస్వామ్యం కావడంపై మోడీ హర్షం



అమరావతి,మే3: ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు.. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీ-గా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ- సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లను మంత్రి, అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.


## రేషన్‌కార్డుదారులకు శుభవార్త

### కెవైసీ గడువు జూన్ 30 వరకు పొడిగింపు

అమరావతి,మే3: ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీనీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## సింధు జలాలను మళ్లించే ఏ నిర్మాణమైనా పేల్చేస్తాం.. పాక్ మంత్రి వార్నింగ్

న్యూఢిల్లీ: సింధు జలాలపై పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధు ఒప్పందం ప్రకారం పాక్ కు సంబంధించిన వాటా జలాలను మళ్లీంచేందుకు భారత్ చేపట్టే ఏ నిర్మాణమైనా ధ్వంసం చేస్తామని అన్నారు. జమ్ముకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్తాన్ వ్యవసాయ భూమిలో 80శాతంకు నీటిని అందించే సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మంత్రి.. వరుసగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు.ఓ ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ జలాలను మళ్లించడం తీవ్రంగా పరిగణించబడుతుందని పునరుద్ఘాటించారు. నీటిని మళ్లించడం కోసం సింధు నది పరీవాహక ప్రాంతంలో భారత్ ఆనకట్టలు నిర్మించడానికి ముందుకు వస్తే.. పాకిస్తాన్ స్పందన ఏమిటని అడగగా.. "అది పాకిస్తాన్‌పై దురాక్రమణ అవుతుంది. వారు(భారతదేశం) ఈ రకమైన నిర్మాణ ప్రయత్నం చేస్తే.. పాకిస్తాన్ ఆ నిర్మాణాన్ని ధ్వంసం చేస్తుంది" అని పేర్కొన్నారు.



## పెంచలకోన బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం

నెల్లూరు,మే3: పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లను శనివారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెంచలకొన లక్ష్మీనరసింహస్వామి



బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆనం ఆదేశాలు జారీచేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. 12 రోజుల పాటు- కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు నెలల క్రితం పులి సంచరిస్తోందని సోషల్ మీడియాలో వచ్చిన నేపథ్యంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆనం ఆదేశించారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అర్చకుల సూచనల మేరకు ఆగమ శాస్త్రం ప్రకారం బ్రహోత్సవాలకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

## సూసైడ్ బాంబ్ ఇవ్వండి.. పాక్‌పై యుద్ధానికి వెళ్తా : కర్ణాటక మంత్రి

పెహల్‌గామ్ ఉగ్రదాడితో పొరుగుదేశం పాకిస్థాన్‌పై భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దాడికి ప్రతీకారం తీర్చుకోవాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకు చెందిన ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఆత్మాహుతికి బాంబు ఇస్తే పాక్‌పై పోరాటానికి తాను సిద్ధమేనని ఆయన వ్యాఖ్యానించారు.శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కర్ణాటక గృహ నిర్మాణ, మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి బీజే జమీర్ అహ్మద్ ఖాన్ (ఃజి జిజీఎవవతీ ంష్ట్రఎవట ఐష్ట్రజీని) మాట్లాడుతూ.. పాకిస్థాన్ ఎప్పటికీ భారత్‌కు శత్రుదేశమే అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనకు అనుమతిస్తే పాక్‌తో యుద్ధానికి వెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. 'మేం భారతీయులం, మేం హిందుస్థానీయులం. పాకిస్థాన్ మాతో ఎప్పుడూ సంబంధాలు పెట్టుకోలేదు. పాక్ ఎప్పటికీ భారత్‌కు శత్రుదేశమే. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే.. ఆ దేశంపై యుద్ధాన్ని ప్రారంభించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఆత్మాహుతికి నాకొక బాంబు ఇవ్వండి. దాన్ని నా శరీరానికి అమర్చుకుని పాక్‌వెళ్లి వారిపై దాడి చేస్తాను' అని మంత్రి అన్నారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.



## ఈ జిల్లాలకు హెచ్చరిక.. పిడుగులు పడే అవకాశం

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. మధ్యాహ్నం 12 తర్వాత బయట తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏపీతో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఎండలు కాస్తున్నాయి. ఓ వైపు ఎండలు దంచి కొడుతుంటే.. మరో వైపు వర్షాలు కూడా పడుతున్నాయి. ఈ విచిత్ర వాతావరణంతో రైతులు బాగా నష్టపోతున్నారు. పంటల కోతల సమయంలో వానలు పడి వారిని నష్టాల పాలు చేస్తున్నాయి. అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.ఇలాంటి సమయంలో ఏపీ ప్రజలకు వాతావరణ శాఖ పిడుగులాంటి వార్త చెప్పింది. సోమ,మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది.ఆ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎవ్వరూ చెట్ల కిందకు చేరవద్దని హెచ్చరించింది. బలమైన ఈదురు గాలుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇక, ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల వరకు నమోదు అవుతాయని పేర్కొంది. తిరుపతి, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో వరుసగా 42, 41,41 డిగ్రీల ఎండలు నమోదు అయినట్లు తెలిపింది.



## అమరావతి పునర్నిర్మాణం ఓ పెద్ద మైలురాయి

### రాజధాని రావడం వైకాపాకు ఇష్టం లేదు
### ఇప్పటికైన ప్రజలకు క్షమాపణ చెబితే మేలు
### మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ,మే3:ఏపీ రాజధాని అమరావతి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కడుపు మంట అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. అమరావతి రీలాంచ్ కార్యక్రమంపై స్పందిస్తూ.. రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు.. అలా చేస్తే.. తెలుగు ప్రజలు క్షమించక పోయినా.. దేవుడు వారిని క్షమిస్తారని వ్యాఖ్యానించారు.. ఇక, అమరావతి రీలాంచ్ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలమంది గ్రామాల్లో ఉండిపోయారని తెలిపారు.. సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంపై ఆయనకు ఉన్న కమిట్‌మెంట్‌ను తెలియజేస్తాయన్నారు పార్థసారథి.. అమరావతి శక్తిని సాక్షాత్తు ప్రధాని మోడీ గుర్తించి కీర్తించారు.. అమరావతి దేవతల రాజధాని అని మోడీ పేర్కొన్నారని గుర్తుచేశారు.. కానీ, అమరావతి భ్రమరావతి అని గత పాలకులు వ్యాఖ్యానించారని మండిపడ్డారు.. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటి-కై-నా గుర్తించాలని సూచించారు..



ఇక, అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసులు విచారణలో గుర్తిస్తారని తెలిపారు. అమరావతిని రాజధానిగా రాష్ట్ర ప్రజలు గుర్తించారు.. వైసీపీ గుర్తించాల్సిన అవసరం లేదు.. గుర్తించాలానే ఆలోచన విధానం వారికి లేదన్నారు.. అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట అంటూ ఫైర్ అయ్యారకు.. మరోవైపు.. అమరావతికి చట్ట బద్దత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి..

## సంపాదకీయం

ఆదివారం 04-05-2025

# లెక్కలు తేలతాయా....

జనాభా లెక్కలతోపాటే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయానికి రావడం ఎంతైనా ముదావహం. సామాజిక విలువలు, ప్రయోజనాలను కాపాడటానికే ఈ కులగణన నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం చెప్పింది. అయితే, రాహుల్‌గాంధీ రెండేళ్లనుంచి ఎత్తుకున్న ఓబీసీ ఎజెండాను దెబ్బతీసే రాజకీయ ఎజెండాలో భాగంగానే ప్రభుత్వం ఈ అంశానికి ఆమోదముద్ర వేసిందనే విషయం సూక్ష్మంగా పరిశీలిస్తే అర్థమవుతుంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాల ప్రకటన సందర్భంగా కాంగ్రెస్‌పై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. అశ్వినీ వైష్ణవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కులగణనను కాంగ్రెస్ మొదటినుంచి వ్యతిరేకించిందని చెప్పారు.కాంగ్రెస్‌సహా దాని మిత్రపక్షాలు ఈ అంశాన్ని రాజకీయ కోణంలోనే చూశాయని మండిపడ్డారు. దీనిద్వారా ఓబీసీలపై కాంగ్రెస్ కపటప్రేమ చూపిస్తుందనే భావనను కేంద్రమంత్రి ఆయా వర్గాల్లో కలిగించే ప్రయత్నం చేసినట్టు తెలుస్తున్నది. నిజానికి ఓబీసీ ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ కోల్పోయిన విషయాన్ని రాహుల్‌గాంధీ గుర్తించారు. తిరిగి వాళ్ల అభిమానాన్ని చూరగొనేందుకు కృషి చేయాలని పార్టీ నేతలకు సూచించారు. ఈ తరుణంలోనే భారత్ జోడో యాత్ర సందర్భంగా కులగణన అంశాన్ని లేవనెత్తారు.2019 సాధారణ ఎన్నికల్లో కేవలం 50 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ 2024 నాటికి 99 సీట్లను కైవసం చేసుకుంది. దీనికితోడు తెలంగాణలోనూ అధికారంలోకి వచ్చింది. ఈ పరిణామాలన్నీ హస్తం పార్టీ నేతలు కులగణన మంత్రం పని చేస్తుందన్న నిర్ణయానికి వచ్చేలా చేశాయి. అందువల్లే పార్లమెంట్‌లో దీనిపై రాహుల్‌గాంధీ తన గళాన్ని రెట్టింపు చేసి, బీజేపీని ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన కులగణనను ఓబీసీలపట్ల తమకున్న అంకితభావానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఈ పరిణామాలన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించిన బీజేపీ పెద్దలు జనగణనలో భాగంగా కులగణన చేసేందుకు అంగీకరించారు. దీంతో కాంగ్రెస్ దగ్గర ఉన్న ఒక్కగానొక్క అస్త్రాన్ని లాక్కున్నట్టయ్యింది.బీజేపీ ఓబీసీల రిజర్వేషన్ విషయంలో మండల్ కమిషన్ సిఫార్సులను వ్యతిరేకించింది. కులభేదాలకు అతీతంగా ఏకీకృత హిందూ విధానాన్ని సమర్థించింది. అటువంటిది బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు కులగణనకు అంగీకరించడాన్ని బీజేపీ ఎన్నికల ఎత్తుగడగానే భావించాలి. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపై కుల సమీకరణలు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.జనగణన ఎప్పుడు మొదలు పెడతారో చెప్పకుండానే కులగణనపై ప్రకటన చేయడం ద్వారా బీహార్ ఎన్నికల్లో లబ్ధి పొందడమే బీజేపీ ముందున్న తక్షణ లక్ష్యం అనే సంగతీ అవగతమవుతున్నది. దేశంలో కుల గణన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది సమాజంలోని వెనుకబడిన వర్గాలను అభివృద్ధి చేయడానికి మరింత సానుకూల చర్యలకు మార్గం సుగమం చేస్తుందని ఆయన నొక్కి మరీ చెప్పారు.ఈ నిర్ణయం తీసుకునేలా కేంద్రాన్ని ఒత్తిడి చేసింది తమ కుల గణన డిమాండేనని కాంగ్రెస్ చెబుతుండగా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాలు కుల గణనను ఎప్పుడూ వ్యతిరేకించాయని, ఆ పార్టీ ఈ అంశాన్ని రాజకీయ సాధనంగా మాత్రమే ఉపయోగించిందని బీజేపీ పేర్కొంటుంది.ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ.. "మోదీ జీ కుల గణన చేయవలసి ఉంటుందని మేము చెప్పాము. మేము దానిని చేయిస్తాము. ఇది మా దృష్టి ప్రభుత్వం పారదర్శకమైన కుల గణనను చేస్తుందని నమ్ముతున్నాము. దేశంలోని సంస్థలు, అధికార నిర్మాణంలో ఏ వర్గాలకు ఎంత భాగస్వామ్యం ఉందో అందరికీ తెలుసు" అని అన్నారు.దీని కోసం ఒత్తిడి చేస్తూనే ఉన్న వ్యక్తులు, సంస్థలను రాహుల్ గాంధీ అభినందించారు. వారి గురించి గర్వపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌ను ప్రతిఘటిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేడు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది తప్పుడు క్రెడిట్‌ను పొందుతున్నారని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ కుల ఆధారిత రిజర్వేషన్‌కు తీవ్ర వ్యతిరేకి అని దేశప్రజలు తెలుసుకోవాలన్నారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ ప్రభుత్వం ఈ అంశాన్ని వెనక్కి నెట్టిందని ఆయన తెలిపారు.కుల గణన అంశం చాలా కాలంగా రాజకీయ చర్చనీయాంశంగా ఉంది. మొత్తానికి కుల గణన విషయంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య రాజకీయ పోరాటం తీవ్రంగా ఉంది. రాహుల్ గాంధీ దీనిని తమ విజయంగా చెప్పుకుంటున్నారు. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది. నెహ్రూ, ఇందిరా గాంధీల కాలంలో దీనిని వ్యతిరేకించినట్లు బీజేపీ చెబుతోంది. మండల్ కమిషన్ నివేదికను అమలు చేసినప్పుడు బీజేపీ మద్దతు ఇచ్చిందని ధర్మేంద్ర ప్రధాన్ గుర్తు చేశారు. బీజేపీ మాత్రం కాంగ్రెస్ దీనిని రాజకీయ సాధనంగా వాడుకుంటోందని ఆరోపిస్తోంది. ఈ అంశంపై ప్రజల స్పందన కూడా భిన్నంగా ఉంది. కొందరు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు బీజేపీ వాదనను సమర్థిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ అంశం ప్రధాన ప్రచారాస్త్రంగా మారే అవకాశం ఉంది.బీజేపీ మిత్రపక్షమైన నితీష్ ప్రభుత్వం బీహార్‌లో కులగణన చేసి, రాష్ట్ర జనాభాలో 63 శాతం మంది వెనుకబడిన తరగతుల వారే అని 2023లో ప్రకటించింది. వారి అభివృద్ధి కోసం ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ చర్యలైతే తీసుకోలేదు. పార్టీలు కులాలు, రిజర్వేషన్లను రాజకీయాలకు వాడుకోకుండా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను మెరుగు పరిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న విషయాన్ని గర్తించి ఆ దిశగా చర్యలు తీసుకుంటే బావుంటుంది.

# 85 కిలోమీటర్లకు మెట్రో డీపీఆర్ రెడీ

హైదరాబాద్, మే 3, హైదరాబాద్ మెట్రో రెండో దశ 'బి' భాగంగా జేబీఎస్ నుండి మేడ్చల్ (24 కి.మీ.), జేబీఎస్ నుండి శామీర్‌పేట (21 కి.మీ.), శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీ (40 కి.మీ.) వరకు మూడు కీలకమైన మెట్రో మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఆమోదం తర్వాత రాష్ట్ర మంత్రివర్గం చర్చించి కేంద్రానికి పంపుతుంది. జేబీఎస్ వద్ద ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌ను అభివృద్ధి చేయాలని కూడా ప్రతిపాదన ఉంది.. దీని రూపకల్పన జపాన్‌లోని రవాణా వ్యవస్థను స్ఫూర్తిగా తీసుకుంటుంది.హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ తన రెండో దశ విస్తరణకు వేగంగా అడుగులు వేస్తోంది. రెండో దశ 'బి'లో భాగంగా ప్రతిపాదించిన కీలకమైన మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. ఈ డీపీఆర్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఆమోదించాల్సి ఉంది. బోర్డు ఆమోదం తర్వాత.. రాష్ట్ర మంత్రివర్గం దీనిపై చర్చించి ఆమోదం తెలుపుతుంది. అనంతరం.. తుది అనుమతి కోసం డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు.రెండో దశ 'బి'లో హైదరాబాద్ నగరంలోని ఉత్తర ప్రాంతాలకు మెట్రో అనుసంధానాన్ని విస్తరించేందుకు ముఖ్యమైన ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందులో జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) నుండి మేడ్చల్ వరకు 24 కిలోమీటర్ల మేర ఒక మార్గం, అలాగే జేబీఎస్ నుండి శామీర్‌పేట వరకు 21 కిలోమీటర్ల మేర మరొక మార్గం ప్రతిపాదించబడ్డాయి. వీటితో పాటు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీ వరకు దాదాపు 40 కిలోమీటర్ల పొడవైన మెట్రో మార్గం యొక్క డీపీఆర్‌ను కూడా సిద్ధం చేశారు.విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ నుండి ప్రారంభమై.. కొత్తగా ప్రతిపాదించిన మెట్రో రైలు డిపో పక్కనుంచి.. విమానాశ్రయ సరిహద్దు గోడ వెంబడి ఆకాశ మార్గంలో కొనసాగుతుంది. ఇది మాన్సాన్‌పల్లి, బహదూర్‌గూడ, పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ఎగ్జిట్, తుక్కుగూడ ఎగ్జిట్, రావిర్యాల్ ఎగ్జిట్ వరకు సర్వీస్ రోడ్డులో వెళ్లేలా ప్రణాళిక రూపొందించారు. అక్కడి నుండి, ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి ద్వారా కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగూడ , మీర్‌ఖాన్‌పేట వరకు దాదాపు 22 కిలోమీటర్ల మేర ఈ మార్గం విస్తరించనుంది.ఈ డీపీఆర్‌ను మొదట హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) బోర్డు ఆమోదించాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ బోర్డుకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో ఎండీతో పాటు పురపాలక, పట్టణాభివృద్ధి, ఆర్థిక, పరిశ్రమలు, ఐటీ శాఖల కార్యదర్శులు మరియు హెచ్ఎండీఏ కమిషనర్ డైరెక్టర్లుగా ఉంటారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు.. జేబీఎస్ వద్ద 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రితో పాటు జపాన్ పర్యటనకు వెళ్లిన మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, అక్కడి అనుభవాలను ఈ మెట్రో హబ్‌లో పొందుపరిచేందుకు కృషి చేస్తున్నారు. జపాన్‌లో బుల్లెట్ రైళ్లు, మెట్రో , సాధారణ రైలు సదుపాయాలు ఒకదానితో మరొకటి అనుసంధానించబడి ఉంటాయి. ప్రయాణికులు ఒక రైలు నుండి మరొక రైలుకు సులభంగా మారేలా ఈ వ్యవస్థ రూపొందించబడింది. ఇదే తరహా అనుసంధాన వ్యవస్థను జేబీఎస్ మెట్రో హబ్‌లో కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.వివరాలు పంపించండి... కిషన్ వినతినగరంలో మెట్రోరైలు విస్తరణ కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశించారు. కేంద్రమంత్రి ఆధ్వర్యం లో శుక్రవారం ఎంసీహెచ్ హెచ్ఆర్డీలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. కేంద్రనిధులతో జరుగుతున్న కార్యక్రమాలపై కేంద్రమంత్రి ప్రత్యేకంగా సమీక్ష నిర్వ హించారు.మెట్రోరైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్ ను విస్తరించి..సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్రప్రభుత్వానికి పంపించాలని సూచిస్తున్నట్లు తెలిపారు. మెట్రోరైలు వివరాలు అందితే కేంద్రప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు, రుణాలు లభించేలా సహకరిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ సిటీ అని.. అభివృద్ధి అంటే కేవలం హైటె క్ సిటీ కాదని.. ఓల్డ్ సిటీ, గౌలిగూడ, అం బర్‌పేట్, సనత్‌నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని అన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పాతబస్తీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, ప్రాథమిక సౌకర్యాల సమస్యలు మరింతగా తలెత్తుతున్నాయని..హైటెక్ సిటీతో పా టు ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందు కు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ సంస్థలు నగర మౌలిక వసతుల కల్పనలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, నిధుల కొరత లేకుండా చూ సేందుకు చర్యలు తీసుకోవాలన్నా రు. జీహెచ్ఎంసీ ఊహించని స్థాయి లో విస్తరిస్తూ జనాభా భారీగా పెరుగుతున్న నేప థ్యంలో మౌలికవ సతులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టే పథకాలకు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను కేటాయించకపోవడం వల్లే నిధులు ఖర్చు చేయ లేని దుస్థితి ఏర్పడుతోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. అధికారులు రాష్ట్రంలోని సమస్యలను తమ దృష్టి కి తీసుకువస్తే కేంద్రం నుంచి ఎన్ని నిధులైనా తీసుకువస్తామని తెలిపారు.

# ఫైనాన్షియల్ స్ట్రైక్ తో పాక్ విలవిల

న్యూఢిల్లీ, మే 3, జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22, 2025న జరిగిన ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలను మరింత దిగజార్చింది. ఈ దాడిలో 26 మంది, ప్రధానంగా పర్యాటకులు, ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబాతో అనుబంధం ఉన్న 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ దాడి సీమాంతర ఉగ్రవాదం యొక్క తీవ్రతను మరోసారి బయటపెట్టింది, దీంతో భారత ప్రభుత్వం దౌత్య, ఆర్థిక చర్యల ద్వారా పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచేందుకు సన్నాహాలు చేస్తోంది.సీమాంతర ఉగ్రవాదానికి ఆర్థిక మూలాలను లక్ష్యంగా చేసుకుని భారత్ రెండు కీలక ఫైనాన్షియల్ స్ట్రైక్స్‌కు ప్రణాళికలు రూపొందిస్తోంది. మొదటిది ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ గ్రే లిస్ట్‌లో పాకిస్థాన్‌ను చేర్చేందుకు అంతర్జాతీయ ఒత్తిడి పెంచడం. రెండవది, అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి పాకిస్థాన్‌కు అందే 7 బిలియన్ డాలర్ల రుణ సహాయంపై ఆందోళనలు వ్యక్తం చేయడం. ఈ చర్యలు ఆర్థికంగా ఇప్పటికే సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్‌కు తీవ్ర దెబ్బ తీస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ అనేది 1989లో జీ?7 దేశాలు, ఐరోపా కమిషన్‌ల ఆధ్వర్యంలో పారిస్‌లో స్థాపించబడిన అంతర్జాతీయ సంస్థ. ఇది ఉగ్రవాద నిధులు, మనీ లాండరింగ్, ఇతర అక్రమ ఆర్థిక కార్యకలాపాలను నిరోధించేందుకు నిబంధనలు రూపొందిస్తుంది. ఊఅఖీఊ గ్రే లిస్ట్‌లో చేరిన దేశాలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి రుణాలు, విదేశీ పెట్టుబడులు పొందడంలో తీవ్ర ఆటంకాలు ఎదుర్కొంటాయి. పాకిస్థాన్ 2018?2022 మధ్య గ్రే లిస్ట్‌లో ఉండి, 2022లో బయటపడినప్పటికీ, పహల్గాం దాడి నేపథ్యంలో మళ్లీ ఈ జాబితాలోకి చేరే అవకాశం ఉంది.పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే దిగజారుడు స్థితిలో ఉంది. అధిక ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, రాజకీయ అస్థిరతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. 2024 జులైలో ఐఎంఎఫ్‌తో ఒప్పందం ద్వారా పాకిస్థాన్‌కు 7 బిలియన్ డాలర్ల రుణ సహాయం లభించినప్పటికీ, ఈ నిధులు ఉగ్రవాద కార్యకలాపాలకు దుర్వినియోగమవుతున్నాయని భారత్ ఆరోపిస్తోంది. ఊఅఖీఊ గ్రే లిస్ట్‌లో చేరితే, ఐఎంఎఫ్ రుణాలు, విదేశీ పెట్టుబడులు మరింత కష్టతరమవుతాయి, ఇది పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనపరుస్తుంది.పహల్గాం దాడి అనంతరం భారత్ తీసుకున్న కీలక నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత ఒకటి. 1960లో రూపొందిన ఈ ఒప్పందం సింధూ నదీ జలాలను భారత్, పాకిస్థాన్ మధ్య పంచుకునే విధానాన్ని నిర్దేశిస్తుంది. ఈ ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్‌లో వ్యవసాయం, జలవిద్యుత్ ఉత్పత్తి తీవ్రంగా దెబ్బతింటాయి. అదనంగా, భారత్ పాకిస్థాన్ పౌరుల వీసాలను రద్దు చేయడం, అటారీ?వాఘా సరిహద్దును మూసివేయడం, పాకిస్థాన్ దౌత్యవేత్తలను వెనక్కి పంపడం వంటి చర్యలు తీసుకుంది.పహల్గాం దాడిని అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించింది. అమెరికా ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ ఈ దాడికి పాకిస్థాన్ బాధ్యత వహించాలని, ఉగ్రవాద నిర్మూలనలో భారత్‌కు సహకరించాలని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి భారత్, పాకిస్థాన్‌లను సంయమనం పాటించాలని కోరింది, అయితే భారత్ ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది. చైనా మాత్రం పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచి, దాడిపై నిష్పక్షపాత విచారణ జరగాలని కోరింది.జాతీయ దర్యాప్తు సంస్థ పహల్గాం దాడి కేసును స్వీకరించి, సమగ్ర విచారణ చేపట్టింది. దాడిలో పాకిస్థాన్‌కు చెందిన ముగ్గురు, ఒక స్థానిక ఉగ్రవాది పాల్గొన్నట్లు గుర్తించారు. లష్కరే తోయిబాతో సంబంధం ఉన్న టీఆర్ఎఫ్ ఈ దాడికి బాధ్యత వహించినట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. స్థానికంగా 10 మందికి పైగా కశ్మీరీలు ఉగ్రవాదులకు సహకరించినట్లు దర్యాప్తులో తేలింది. భద్రతా దళాలు ఉగ్రవాదుల ఇళ్లను ధ్వంసం చేయడం, విస్తృత గాలింపు చర్యలు చేపట్టడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నాయి.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలను మరింత దిగజార్చడమే కాక, సీమాంతర ఉగ్రవాదంపై భారత్ దృష్టిని మరింత పదును చేసింది. ఆర్థిక, దౌత్య చర్యల ద్వారా పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచడం, అంతర్జాతీయ మద్దతును సమీకరించడం ద్వారా భారత్ ఉగ్రవాద నిర్మూలనలో దృఢమైన వైఖరిని కొనసాగిస్తోంది. ఈ చర్యలు పాకిస్థాన్ ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై ఎలాంటి ప్రభావం చూపుతాయి, అంతర్జాతీయ సమాజం ఎలా స్పందిస్తుంది అనేది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది.

## నేడు అంతర్జాతీయ అగ్నిమాపక సిబ్బంది దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

అంతర్జాతీయ అగ్నిమాపక సిబ్బందిని అంతర్జాతీయంగా వారి సేవకు గౌరవించటానికి, సేవలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకోవడానికి మరియు సెప్టెంబర్ 11 దాడులలో మరణించిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకోవడానికి మే 4 న అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం జరుపుకుంటారు . 2 డిసెంబర్ 1998న ఆస్ట్రేలియాలో బుష్‌ఫైర్‌తో పోరాడుతున్న ఐదుగురు అగ్నిమాపక సిబ్బంది మరణించిన తర్వాత, జనవరి 4, 1999న ఆస్ట్రేలియన్ అగ్నిమాపక సిబ్బంది, జేజే ఎడ్మండ్‌సన్ చేసిన ప్రతిపాదన తర్వాత ఇది స్థాపించబడింది .డిసెంబరు 2 , 1998న, ఆస్ట్రేలియాలోని విక్టోరియాలోని లింటన్ నుండి అడవి మంటలతో పోరాడుతున్న ఇతర అగ్నిమాపక సిబ్బంది సహాయం కోసం గీలాంగ్ వెస్ట్ ఫైర్ బ్రిగేడ్ యొక్క అగ్నిమాపక సిబ్బంది ప్రతిస్పందించారు . వాటర్ ట్యాంక్‌ను రీఫిల్ చేయడానికి మార్గంలో ఉన్న చలి కారణంగా గాలి దిశలో అకస్మాత్తుగా మార్పు రావడంతో అగ్నిమాపక ట్రక్‌లో మంటలు చెలరేగాయి. ఫలితంగా, ఐదు గీలాంగ్ వెస్ట్ అగ్నిమాపక సిబ్బంది మరణించారు: గ్యారీ వ్రెడెవెల్ట్, క్రిస్టోఫర్ ఎవాన్స్, స్టువర్ట్ డేవిడ్సన్, జాసన్ థామస్ మరియు మాథ్యూ ఆర్మ్‌స్ట్రాంగ్. ఈ సంఘటన చివరికి అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం కోసం ప్రతిపాదనకు దారితీసింది.అంతర్జాతీయ అగ్నిమాపక సిబ్బంది దినోత్సవంలో భాగంగా మే మొదటి ఆదివారం నాడు స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం "సౌండ్ ఆఫ్" జరుగుతుంది . ఇందులో 30 సెకన్ల పాటు ఫైర్ సైరన్‌లను ఆన్ చేయడం మరియు విధి నిర్వహణలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది అందరినీ స్మరించుకోవడానికి ఒక నిమిషం పాటు మౌనం పాటించడం ఉంటుంది. సౌండ్ ఆఫ్ 2002లో ప్రారంభమైంది మరియు ఏటా కొనసాగుతుంది.అగ్ని నివారణ మరియు మరింత ఇంటెన్సివ్ మరియు క్షుణ్ణంగా శిక్షణ అవసరం అంతర్జాతీయ అగ్నిమాపక సిబ్బంది దినోత్సవం ద్వారా ప్రచారం చేయబడుతుంది మరియు నైపుణ్యాలు మరియు అవగాహన రెండింటినీ పెంచడానికి ఈ రోజు ఒక ముఖ్యమైన అవకాశంగా పరిగణించబడుతుంది .ఎరుపు మరియు నీలం రంగు రిబ్బన్ అనేది అంతర్జాతీయ అగ్నిమాపక సిబ్బంది దినోత్సవం కోసం ఉపయోగించే చిహ్నం, రిబ్బన్ 5 సెం.మీ (2 అంగుళాలు) పొడవు మరియు 1 సెం.మీ (0.39 అంగుళాలు) వెడల్పు, రెండు వేర్వేరు రంగులు పైభాగంలో కలిసి ఉంటాయి.

# దాడిలో ఇద్దరు పాకిస్తానీయులు

న్యూఢిల్లీ, మే 3, పహల్గామ్ ఉగ్రదాడిపై ఎన్ఐఏ దర్యాప్తు వేగం పుంజుకుంది. బైసరన్ వ్యాలీకి మూడు కిలోమీటర్ల పరిధిలో ఘటన రోజు ఉన్న వారందరి నుంచీ దర్యాప్తు సంస్థ వివరాలు రాబట్టింది. ఉగ్రదాడి జరిగిన చోట త్రీడీ మ్యాపింగ్‌తో పాటు సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసింది నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ. స్వయంగా డీజీ పహల్గామ్ చేరుకోవటంతో దర్యాప్తు సంస్థకు బలమైన ఆధారాలు దొరికినట్లే కనిపిస్తోంది. ఇన్వెస్టిగేషన్‌లో బయటపడ్డ అంశాలతో కేంద్ర హోం మంత్రిత్వశాఖకు సమగ్ర నివేదిక సమర్పించబోతోంది ఎన్ఐఏ. .. పహల్గామ్ సమీపంలోని బైసరన్‌లో జరిగిన ఉగ్ర దాడిని ఛేదించేందుకు అన్ని కోణాల్లో ఎంక్వైరీ చేస్తోంది ఎన్ ఐఏ. ఎటాక్ జరిగిన స్పాట్‌కి అత్యాధునిక పరికరాలతో వెళ్లారు అధికారులు. ఆల్ టెర్రయిన్ వెహికిల్స్, ఘటనాస్థలికి వెళ్లి దర్యాప్తును స్పీడప్ చేశారు. బైసరన్ లోయలో 3ఆ మ్యాపింగ్ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలం ఆధారంగా త్రీడీ మ్యాపింగ్‌తో పాటు, సీన్ రీకన్‌స్ట్రక్షన్ ప్రక్రియ చేపట్టారు. ఉగ్రవాదుల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లపై కచ్చితమైన వివరాలు సేకరిస్తున్నారు ఎన్ఐఏ అధికారులు. ఇప్పటి వరకు వందలాది మంది వాంగ్మూలాలను నమోదు చేసిన అధికారులు.. ఫొటోగ్రాఫర్లు, డ్రైవర్లు, జీప్ రైడర్స్‌తోపాటు పోనీ రైడర్స్‌ను ప్రశ్నించారు. కొందరు టూరిస్టులపైనా అనుమానాలు వ్యక్తం చేస్తూ.. వాళ్లనూ ఇంటరాగేట్ చేశారు.త్రీడీ మ్యాపింగ్‌తో ఉగ్రవాదులు ఎక్కడి నుంచి పహల్గామ్‌కు వచ్చారనేది తెలుసుకోవడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.

### లోయలో జల్లెడ పడుతున్న ఎన్ ఐఏ

మరోవైపు కశ్మీర్‌లో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరించాయి నిఘా వర్గాలు. ఉగ్రవాదుల ఇళ్లను భద్రతా బలగాలు పేల్చి వేస్తుండటంతో.. దానికి ప్రతీకారంగా దాడులకు దిగే అవకాశం ఉందని సూచించాయి. ఇక కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న 87 పర్యాటక కేంద్రాల్లో 48 కేంద్రాలను మూసివేశారు. ప్రధాన ప్రదేశాలు గుల్మార్గ్, సోనామార్గ్, దాల్ సరస్సు ప్రాంతాల్లో భద్రతా దళాలు, లోకల్ పోలీసులు, ప్రత్యేక బృందాలు మోహరించాయి. పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడిపై ఉగ్రవాద నిరోధక సంస్థ జాతీయ దర్యాప్తు సంస్థ ప్రాథమిక నివేదిక పాకిస్తాన్ నిఘా సంస్థ, ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ , ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా మధ్య సంబంధాన్ని సూచిస్తుందని ఎన్ ఐఏ వర్గాలు తెలిపాయి.ఎన్ ఐఏ వర్గాల సమాచారం ప్రకారం, 26 మందిని, ప్రధానంగా పర్యాటకులను చంపిన ఉగ్రవాద దాడి వెనుక కుట్ర, సీనియర్ ఎాఎ నిర్వాహకులు జారీ చేసిన ఆదేశాల మేరకు ఒమలోనే ప్రణాళిక రచించినట్లు ఎన్ ఐఏ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ప్రణాళిక పాకిస్తాన్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలో అధికారికంగా రూపొందించినట్లు అనుమానిస్తున్నారు. దాడికి కేంద్రంగా ఉన్న ఇద్దరు ఉగ్రవాదులు హష్మీ ముసా (అలియాస్ సులేమాన్), అలీ భాయ్ (అలియాస్ తల్హా భాయ్) పాకిస్తాన్ జాతీయులుగా నిర్ధారించారు. అదుపులోకి తీసుకున్న కార్యకర్తల విచారణలో, దాడి చేసిన ఇద్దరు వ్యక్తులు పాకిస్తాన్‌కు చెందిన హ్యాండ్లర్లతో స్థిరమైన సంభాషణను కొనసాగించారని, సమయం, లాజిస్టిక్స్, అమలుపై నిర్దిష్ట సూచనలు అందుకున్నారని తేలింది. దాడికి వారాల ముందు ఉగ్రవాదులు భారత భూభాగంలోకి ప్రవేశించారని, వారికి ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ నెట్‌వర్క్ సహాయం చేసి, ఆశ్రయం, నావిగేషన్, నిఘా వంటి స్థానిక లాజిస్టికల్ మద్దతును అందించిందని ఎన్ ఐఏ వర్గాలు భావిస్తున్నాయి.ఎన్ ఐఏ విస్తృతమైన ఫోరెన్సిక్, ఎలక్ట్రానిక్ డేటా సేకరణను నిర్వహించింది. నేరస్థలం నుండి స్వాధీనం చేసుకున్న 40 కి పైగా కార్ట్రిడ్జ్‌లను బాలిస్టిక్, రసాయన విశ్లేషణ కోసం పంపారు. దాడి జరిగిన ప్రదేశం 3ఆ మ్యాపింగ్‌ను కూడా నిర్వహించారు మరియు లోయ చుట్టూ ఉన్న మొబైల్ టవర్ల నుండి డంప్ డేటాను సేకరించారు. దాడికి ముందు రోజుల్లో ఈ ప్రాంతంలో ఉపగ్రహ ఫోన్ కార్యకలాపాలు పెరిగాయి. బైసారన్, చుట్టుపక్కల కనీసం మూడు ఉపగ్రహ ఫోన్లు పనిచేస్తున్నాయి. రెండింటి నుండి వచ్చిన సంకేతాలను గుర్తించిన ఎన్ఐఏ అధికారులు విశ్లేషించారు.మొత్తం మీద, ఎన్ ఐఏ భద్రతా సంస్థలు 2,800 మందికి పైగా వ్యక్తులను ప్రశ్నించాయి. మే 2 నాటికి, 150 మందికి పైగా వ్యక్తులు తదుపరి విచారణ కోసం కస్టడీలో ఉన్నారు.

# కర్ణాటక సంగీత రారాజు త్యాగరాజు



**-త్యాగరాజ స్వామి 24000 కృతులు, కీర్తనలను రచించి రామార్పణం చేసిన గొప్ప వాగ్గేయకారుడు**
**-నేడు ఆయన జయంతి**


త్యాగరాజు కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరు. త్యాగయ్య, త్యాగబ్రహ్మ అనే పేర్లతో కూడా ప్రసిద్ధుడు. నాదోపాసన ద్వారా భగవంతుని తెలుసుకోవచ్చని నిరూపించిన వాగ్గేయకారుడు. ఆయన కీర్తనలు శ్రీరాముని పై అతనికిగల విశేష భక్తిని, వేదాలపై, ఉపనిషత్తులపై అతనుకున్న జ్ఞానాన్ని తెలియపరుస్తాయి. ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అలవర్చిన భక్తి సంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీభవించాయి.ఇతను కర్ణాటక సంగీత త్రయంలో మరో ఇద్దరైన శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులకు సమకాలికుడు కూడా. వీరు ముగ్గురూ తమిళనాడులోని, తంజావూరు జిల్లా, తిరువారూరుకు సంబంధించిన వారే. తమిళదేశంలో పుట్టి పెరిగినా వారి గానం ఎక్కువగా తెలుగు, సంస్కృతాల్లోనే సాగింది.రామభక్తులైన శ్రీ త్యాగరాజులవారు 1767 మే 4న రామబ్రహ్మం, సీతమ్మ దంపతులకు 3 వ సంతానంగా తంజావూరు జిల్లాలోని తిరువారూరులో జన్మించారు. వీరి పూర్వీకులు ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా, కంభం మండలంలోని కాకర్ల గ్రామానికి చెందినవారు. వారు తమిళనాడుకు వలసి వెళ్ళి తిరువారూరు లో స్థిరపడ్డారు. వారికి రామభక్తి , సంగీతం స్వతహాగా తల్లితండ్రులనుండి వచ్చాయి.తల్లి సీతమ్మ ప్రతిరోజు చేసే రామపంచాయతన పూజలో త్యాగరాజుల వారు పురందర దాస, రామదాస, అన్నమయ్య, నారాయణతీర్థ, జయదేవుల సంకీర్తనలను పాడేవారు. సంస్కృతము, తెలుగు, ఇతర శాస్త్రాలను తండ్రి వద్ద అభ్యసించారు. రామాయణ మహాభారతాలను ఆపోశన పట్టారు. 13 యేండ్ల చిరు ప్రాయంలో 'నమో నమో రాఘవాయ ' అనే కీర్తనను స్వరపరచి ఇంటి గోడమీద రాశారు. ఇదే వారి మొదటి సంకీర్తన. త్యాగరాజుకి సంగీతం మీద వున్న శ్రద్ధను గమనించిన తండ్రి, శొంఠి వెంకట రమణయ్య గారి వద్ద సంగీతాభ్యాసానికి చేర్చారు. 'ఇంతింతై వటుడింతై' అన్నట్టు వారి సంగీత సముపార్జన దినదిన ప్రవర్ధమానమయింది. శ్రీ రామకృష్ణానంద స్వామివారు వారికి రామతారక మంత్రాన్ని ప్రసాదించారు. 96 కోట్ల రామనామ జపాన్ని త్యాగరాజ స్వామి పూర్తి చేశారు. నారదులవారు కలలో సాక్షాత్కరించగా నారద పంచరత్నాలను రచించారు.ఐహిక సుఖాలపై త్యాగరాజు వారికి ఏ మాత్రం మక్కువ ఉండేది కాదు. నిరంతరం రామసంకీర్తనామృతంలో మునిగి తేలేవారాయన. త్యాగరాజులోని బాల మేధావిని గుర్తించి వారి గురువుగారు తంజావూరు రాజుగారికి చెప్పగా, రాజు సంతోషించి అనేక ధన, కనక, వస్తు వాహనాది లాంఛనాలతో సభకు ఆహ్వానించాడు.కాని త్యాగరాజు నిధి చాలా సుఖమా రాముని సన్నిధి సుఖమా అనే సంకీర్తనను పాడి రాజు పంపిన కానుకలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు. ఈ చర్యకు ఆగ్రహించిన అతని అన్నయ్యగారు జపేశుడు త్యాగరాజు నిత్యం పూజించుకొనే శ్రీ రామ పట్టాభిషేక విగ్రహాలను కావేరి నదిలో విసిరి వేశాడు. శ్రీ రామ వియోగ బాధను తట్టుకోలేని త్యాగరాజు శోకించి, దుఃఖించి ఆర్ద్ర హృదయుడయ్యాడు.కంచీపురానికి చెందిన ఉపనిషద్ బ్రహ్మేంద్రస్వామి వారి ఆదేశానుసారం తీర్థయాత్రలకు తరలి వెళ్ళారు. తిరుపతి, షోలింగపట్టం, నాగపట్నం, వలాజీపేట, శ్రీరంగం వంటి అనేక పుణ్యక్షేత్రాలను, తీర్థాలను దర్శించి ఆయా పుణ్యక్షేత్రాలలోని మూలవిరాట్ లపై భక్తిపారవశ్యం లో ఆసువుగా అనేక కీర్తనలను పాడారు. ఆ పరంపరలో లాల్గుడి పంచరత్నాలు, కోవూరు పంచరత్నాలు, తిరువత్తియూర్ పంచరత్నాలు లాంటి గుచ్ఛకృతులు కూడా చేశారు. వారు రచనలను ఎప్పుడూ గ్రంథీకరించలేదు. వారి శిష్యులు వారు పాడుతూండగా వాటిని వ్రాసేవారు.వారికి ఒకనాడు కలలో రాములవారు సాక్షాత్కారమై విగ్రహాల జాడ తెలియజేశారు. ఆ విగ్రహాలను కనుగొని "కనుగొంటిని శ్రీరాముని నేడు" అని భక్తిపారవశ్యంలో ఓలలాడారు. జానెడు పొట్టనింపుకోవడానికి ధనాపేక్ష యేల అని ఉంఛవృత్తిని స్వీకరించాడు.త్యాగరాజస్వామి కృతులలో సంగతులను వేయడం, నెరవు పద్ధతిలో కృతులను స్వరపరచడం లాంటి కొత్త ఒరవడులను సంగీత లోకానికి పరిచయం చేశారు. వారి రచనలు పండితపామర జనరంజకంగా సాగాయి. సంగీతాభ్యాసం చేసేవారి స్థాయికి తగినట్లుగా వారు రచనలు చేశారు. కొంతమేరకు సంగీత పరిజ్ఞానం వచ్చిన వారు నేర్చుకోవడానికి వీలుగా 'దివ్య నామ కీర్తనలు' , 'ఉత్సవ సంప్రదాయ కీర్తనలు' చేయగా,కొంత ప్రావీణ్యం సంపాదించిన వారికి తగ్గట్టుగా క్లిష్ట సంగతులతో కూడిన కృతులను చేశారు. దాదాపు 212 రాగాలలో వారి రచనలు సాగాయి. ఘన రాగాలలో చేసిన పంచరత్న కీర్తనలు విశ్వవిఖ్యాతం అయ్యాయి. నౌకాచరితం, ప్రహ్లాద చరిత్ర అనే రెండు గేయ నాటకాలను కూడా చేశారు.త్యాగరాజ స్వామిని వాల్మీకి అవతారంగా భావిస్తారు. వాల్మీకి 24000 శ్లోకాలతో రామాయణం రాస్తే, త్యాగరాజ స్వామి 24000 కృతులు, కీర్తనలను రచించి రామార్పణం చేశారు. అవతార పురుషుడైన శ్రీ త్యాగరాజ స్వామి జనవరి 6 ,1847 న తిరువయ్యారు లో దివ్య సమాధి చెందారు. రామ సంకీర్తనామృతంలో సాగిన ఆ మహా పురుషుని 80 ఏళ్ళ ఆధ్యాత్మిక జీవనం భావితరాల భారతీయులందరికీ ఆదర్శప్రాయం.

# హామీలు సరే.. ఆచరణ ఎప్పుడు

హైదరాబాద్, మే 3, తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితాల మీద ఉచితాలు ప్రకటించారు. ఏకంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియాగాంధీ లాంటి వారిని పిలిపించి డిక్లరేషన్లు ప్రకటించారు. కానీ వాటి అమలులో మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నారు. వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో రేవంత్ రెడ్డికి తెలుసు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే నాటి కెసిఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులు ఏర్పాటు చేసింది. గడువు ముగియకముందే ముందుగానే వైన్ షాపుల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించింది. తద్వారా అప్పటి ఎన్నికల్లో నెగ్గడానికి ప్రణాళికలు రూపొందించింది. కానీ ఆ ఎన్నికల్లో ప్రజలు వేరే విధంగా తీర్పు ఇవ్వడంతో భారత రాష్ట్ర సమితికి తల బొప్పి కట్టింది. ఇక నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. వాటిల్లో కొన్ని మాత్రమే అమలులో పెట్టింది. అమలు ఉన్న పథకాలు కూడా అంతంతమాత్రంగానే ప్రజలకు చేరువవుతున్నాయి. ఇక ఇదే విషయాన్ని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ప్రస్తావిస్తే.. కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగుతోంది. ఇది ఊహించిన పరిణామమే అయినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సరికొత్త పల్లవి అందుకుంది.ఇటీవల జరిగిన ప్రతి సమావేశంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారు. చివరికి ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరితే.. తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడిప్పుడే బాగుపడుతోందని.. కార్మికులు సమ్మెకు దిగితే నష్టం తీవ్రంగా వాటిల్లుతుందని వాపోయారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం బాగోలేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నామని రేవంత్ రెడ్డి పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగో లేనప్పుడు.. అని హామీలు ఎవరు ఇవ్వమన్నారు? ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించమని ఎవరు చెప్పారు? నాడు అవుటర్ రింగ్ రోడ్డు ను లీజుకు ఇచ్చినప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితిని లెక్కలతో సహా వివరించారు. మరి అధికారంలోకి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు మొత్తం అమలు చేయాలంటే డబ్బులు ఉండాలనే విషయం రేవంత్ రెడ్డికి తెలియదా.. అంటే అధికారం కోసం ఎన్ని హామీలైనా ఇస్తారా? చివరికి ఓట్లు వేయించుకొని ప్రజలను వెర్రివాళ్లను చేస్తారా? అంటూ రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.. ప్రతి సమావేశంలోనూ బడ్జెట్ పద్మనాభం లాగా లెక్కలు వేయడం.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పడం.. పరిపాటిగా మారిపోయిందని.. రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

# ఈ మామిడి కాయల కోసం బౌన్సర్లు...

ఖమ్మం, మే 3, కిలో మామిడి పండ్ల రేటు ఎంత ఉంటుంది..? రూ.200 లేదా రూ.300 రూపాయలు ఉంటుంది. కానీ ఒక్కసారి ఊహించుకోండి... ఒక కిలో మామిడి పండ్ల ధర అక్షరాలా మూడు లక్షల రూపాయలు.. పలుకుతోంది. వినడానికి ఎంతో ఆశ్చర్యంగా ఉంది కదూ? అంత పెద్ద మొత్తంలో ధర పలకడానికి ఆ మామిడి పండ్లలో అంత ప్రత్యేకత ఏముందో తెలుసుకోవాలని ఉందా..? అయితే దీనిని మీరు కచ్చితంగా తెలుసుకోవాల్సిందే.. ఆ అరుదైన మామిడి పండ్లనే 'మియాజాకీ' అంటారు. వాటికున్న డిమాండ్‌ను బట్టి ధర ఒక్కోసారి కిలో మూడు లక్షల రూపాయల వరకు పలుకుతుంది.ఈ అద్భుతమైన విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం నగరానికి చెందిన ఓ రైతు కరోనా లాక్‌డౌన్ సమయంలో ఒక ఆసక్తికరమైన ఆలోచన చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంత డిమాండ్ ఉన్న ఈ మామిడిని మన నేలపై పండిస్తే ఎలా ఉంటుందని ఆలోచించి వెంటనే రంగంలోకి దిగారు. మధ్యవర్తుల ద్వారా కాలిఫోర్నియా నుండి ఒక్కో మొక్కను అక్షరాలా 12 వేల రూపాయలు వెచ్చించి మరీ 30 మొక్కలను దిగుమతి చేసుకున్నాడు. 2020లో నాటిన ఈ మొక్కలు ఇప్పుడు బంగారు పంటను పండిస్తున్నాయి.ఆ రైతు చెప్పిన వివరాల ప్రకారం.. ఒక్కో చెట్టుకు 2024లో 30 కాయలు కాగా, 2025లో ఏకంగా 80 కాయలు కాశాయి. ఒక్కో కాయ బరువు దాదాపు 500 గ్రాములు ఉంటుందట.. ఇతర మామిడి రకాల కంటే ఇది నెల ముందుగానే పూత, కాతకు రావడం మరో విశేషం. ఇక్కడి నేల ఈ పంటకు అనుకూలంగా ఉండటంతో.. రెండేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని కడియం నర్సరీ నుండి ఒక్కో మొక్కను 3,500 రూపాయల చొప్పున మరో 120 మొక్కలను కూడా కొనుగోలు చేశారు. అదనంగా మరో ఎకరం విస్తీర్ణంలో ఈ సాగు చేపట్టగా, ప్రస్తుతం వచ్చిన పండ్లను కేవలం కుటుంబ అవసరాల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన పంటను త్వరలోనే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నాడు.మియాజాకీ మామిడి రకాన్ని పండిస్తోన్న కాకినాడ రైతు.. కేజీ రూ.2.7 లక్షలుజిల్లా ఉద్యాన అధికారులు ఈ అరుదైన మామిడి రకం గురించి మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ప్రతి సంవత్సరం నవంబర్ నుండి డిసెంబర్ మధ్యలో ఈ తోట పూతకు వస్తుందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ పండ్ల ధర కిలో 2.50 లక్షల నుండి 3 లక్షల రూపాయల వరకు పలుకుతాయన్నారు. రాష్ట్రంలో బహుశా ఈ ఒక్క రైతు మాత్రమే ఈ రకం మామిడిని సాగు చేస్తున్నారని భావిస్తున్నారు.ఈ రకమైన మామిడి రసం పీల్చే పురుగులు (తామర పురుగులు, నల్లి) మరియు ఆకుమచ్చ వంటి తెగుళ్లకు త్వరగా గురవుతుంది. ఈ పండ్లకు ఇంత అధిక ధర ఉండటానికి ప్రధాన కారణం వాటి ప్రత్యేకమైన రుచి, క్రీమీ ఆకృతి.. పరిమిత ఉత్పత్తి. ఇవి ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉండి చాలా తియ్యగా ఉంటాయి. అంతేకాదు.. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు (సి, ఇ, ఎ, కె).. ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి.మియాజాకీ మామిడి రకం మొట్టమొదటగా 1984లో జపాన్‌లోని మియాజాకి ప్రాంతంలో పండించబడింది. అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. ప్రస్తుతం జపాన్‌లోనే వీటిని ఎక్కువగా సాగు చేస్తున్నారు. మన దేశంలో కూడా పంజాబ్‌కు చెందిన ఒక రైతు ఈ రకం మామిడిని సాగు చేసి, వాటి భద్రత కోసం బౌన్సర్లను నియమించిన విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి మీకు గుర్తుండే ఉంటుంది.



# కేబినెట్ రేసులో విజయశాంతి

హైదరాబాద్,మే 3, తెలంగాణ క్యాబినేట్ విస్తరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కోల్డ్ స్టోరేజీలో పెట్టినా..నేతల ప్రయత్నాలు మాత్రం ఆగడం లేదు. ఎవరికి వారు ఆ అమాత్య పదవి కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా చట్టసభల్లో అడుగు పెట్టిన నేతలు సైతం మంత్రి పదవి కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు తెంగాణ కాంగ్రెస్ లో చర్చంతా తాజా ఎమ్మెల్సీ విజయశాంతి గురించే జరుగుతోంది. నెల రోజుల క్రితం పెద్దల



సభ శాసనమండలిలో అడుగు పెట్టిన ఆమె..మంత్రి పదవిపై కన్నేశారన్న టాక్ విన్పిస్తోంది. ఎలాగైనా క్యాబినేట్లో స్థానం దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నారట.తెలంగాణ కేబినెట్ లో ప్రస్తుతం సామాజిక సమీకరణాలు కొలిక్కి రాకపోవడంతో విస్తరణ అంశం వాయిదా పడింది. క్యాబినేట్ కూర్పులో ఖచ్చితంగా సామాజిక సమతుల్యం పాటించాలని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. ఇదే అవకాశాన్ని అదునుగా భావిస్తున్న విజయశాంతి..అదే అస్త్రాన్ని సందిస్తున్నారు. తెలంగాణలో బీసీలలో బలమైన సామాజికవర్గమైన ముదిరాజ్ వర్గానికి క్యాబినేట్ ఛాన్స్ ఇవ్వాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ ఒక్కరు మాత్రమే ఆ సామాజికవర్గానికి చెందిన వారు ఉన్నారు. క్యాబినేట్ విస్తరణ జరిగితే ఆయనకే పక్కా ఛాన్స్ అని అంతా భావించారు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా రేసులోకి విజయశాంతి వచ్చారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ ఈక్వేషన్స్ తో పెద్దల సభలోకి విజయశాంతి అడుగు పెట్టారు. ఎమ్మెల్సీ అయినప్పటి నుంచి ఆమె క్యాబినేట్ లో చోటు కోసం కసరత్తు చేస్తున్నారు. అయితే అందుకోసం సామాజిక సమీకరణాల్లో భాగంగా విజయశాంతి కూడా ఇప్పుడు ముదిరాజ్ కోటాను ప్రస్తావిస్తోంది.చాలా కాలంగా రాజకీయాల్లో ఉంటున్నా.. ఇప్పటి వరకు ఏనాడు కూడా కులం అంశాన్ని ప్రస్తావించ లేదు. గతంలో మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసినప్పుడు కులం కాలమ్ లో ఏ కులం పేరును ప్రస్తావించలేదు. ఆ తర్వాత ఎప్పుడూ కూడా ఆమె ఏ సామాజికవర్గం అనేది స్పష్టత ఇవ్వలేదు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విజయశాంతి బీసీ వర్గంగా చెప్పుకున్నారు. ఇందులో ముదిరాజ్ సామాజికవర్గంలో అంతర్భాగంగా ఉన్న ఓ వర్గం తనదంటూ..ఆ కోటాలో తనకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరుతున్నారట.మొత్తం మీద తెలంగాణ రాజకీయాల్లో చాలా కాలంగా స్తబ్ధుగా ఉన్న విజయశాంతి ఒక్కసారిగా ఎమ్మెల్సీ పదవితో యాక్టివ్ పాలిటిక్స్ లోకి వచ్చారు. ఇప్పుడు ఏకంగా ముదిరాజ్ కోటాలో మంత్రిపదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే విజయశాంతి చేస్తున్న ప్రయత్నాలు ఏమేరకు ఫలిస్తాయనేది వేచి చూడాలి. ఆమె కోరుతున్నట్లు మంత్రివర్గంలో ఛాన్స్ ఇస్తారా లేదా అన్నది రానున్న రోజుల్లో తేలిపోనుంది.

# సిటిజన్ కానిస్టేబుల్స్...

హైదరాబాద్, మే 3, రాంగ్‌రూట్‌లో వెళ్తే ట్రాఫిక్ పోలీస్ ఫోటో కొట్టి ఫైన్ వేయడం మనకు తెలిసిన విషయమే. అయితే ఎక్కడైనా ట్రాఫిక్ పోలీస్ లేడని తెలిస్తే మాత్రం వాహనదారులు మొత్తం ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ఉంటారు. రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమైన వారిని మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అందుకే ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న వాహనదారులను ఎవరైనా ఫోటో తీసి పంపిస్తే.. అలాంటి వారికి జరిమానాలు వేసే నిర్ణయం తాజాగా అమల్లోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ వాహనాలు పెరిగిపోతూనే ఉన్నాయి. అదే సమయంలో ట్రాఫిక్ కూడా నిత్యం పెరుగుతూనే ఉంది. ఇక ట్రాఫిక్ ఉల్లంఘించి వెళ్లే వాహనదారుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. దీంతో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు.. అందులో రాంగ్ రూట్ కారణంగా జరిగే ప్రమాదాలు, మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనదారుల భరతం పట్టేందుకు సిద్ధం అయ్యారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్తే వారికి జేబులు చిల్లులు పడేలా ఫైన్లు వేస్తున్నారు. అయితే ఇదంతా ట్రాఫిక్ పోలీసులు ఉండే జంక్షన్ల మాత్రమే ఇప్పటివరకు ఉండేది. కానీ ఇక నుంచి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి రాంగ్ రూట్ డ్రైవింగ్ లేకుండా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.ఇందులో భాగంగానే ట్రాఫిక్ పోలీస్ లేని ప్రాంతాల్లో రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనదారుల ఫోటోలు తీసే అధికారాన్ని సాధారణ ప్రజలకు, వాహనదారులకు కల్పించారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్లినట్లు గమనిస్తే.. వారి వాహనం ఫోటో తీసి తమకు పంపిస్తే.. అలాంటి వారికి ఫైన్లు విధిస్తామని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ఆసక్తికరమైన ట్వీట్ పెట్టారు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించి రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనాల ఫోటోలు, వీడియోలు తీసి పంపాలని విజ్ఞప్తి చేశారు. అలాంటి ఫోటోలు వీడియోలను తమ వాట్సాప్ నెంబర్ 9490617346కు పంపించాలని.. వాటితోపాటు ఆ వాహనం లొకేషన్, టైమ్, డేట్ వంటి పూర్తి వివరాలను పంపించాలని ట్వీట్‌లో సూచించారు.పంపిన వివరాలను సేకరించి.. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి.. రాంగ్ రూట్‌లో వెళ్లిన వాహనదారులకు జరిమానాలు విధించి.. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ముక్కుపిండి వసూలు చేయనున్నారు. మే 1వ తేదీ నుంచే ఈ కొత్త నిబంధన అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. రాంగ్ రూట్‌లో వాహనదారులు ప్రయాణాలు చేయకుండా ఉండేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తీసుకువచ్చిన ఈ రూల్‌కు సంబంధించిన ట్వీట్‌కు నెటిజన్లు మద్దతు తెలుపుతూ రీట్వీట్లు, కామెంట్లు చేస్తున్నారు.

# అడ్డగోలు నిర్మాణాలు...

హైదరాబాద్, మే 3, భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని కేటాయించి ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేలా ప్రభుత్వం కృషి చేస్తుంటే కొందరు ఇదే అదనుగా భావించి సర్కారు భూమిలో వాణిజ్య దుకాణాలను, భవనాలను ఏర్పాటు చేసుకొని దర్జాగా లబ్దిపొందుతున్నారు.. దీనిని నివారించాల్సిన గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులు మామూళ్ళ మత్తులో ఊగిపోతూ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు... పైగా రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయంటూ అధికారులను బెదిరిస్తూ దర్జాగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా సర్కారు భూమిలో వాణిజ్య దుకాణాలు, భవనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఇదేమిటని అడిగే నాథుడు లేకపోవడంతో వారు అడిందే ఆట పాడిందే పాటలా కొనసాగుతోంది. వివరాల్లోకి వెళ్తే..కొండాపూర్ మండలం సీహెచ్ కోనాపూర్ గ్రామ శివారులోని గేట్ వద్ద సర్వే నం బర్ 54లో గల ప్రభుత్వ భూమిని గతంలో వీరేశం యాదవ్ అనే వ్యక్తికి సాగు చేసుకోవడానికి కొంత భూమిని కేటాయించారు. కాగా గత నాలుగైదు సంవత్సరాల క్రితం సదరు లబ్దిదారుడు ఆ భూమిని సాగు చేయకుండా ఆ స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా భవనం నిర్మించుకున్నారు.అంతేగాకుండా రేకులతో వాణిజ్య దుకాణాలను ఏర్పాటు చేసి కిరాయికి ఇవ్వడం జరిగింది. ఈ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు కూడా తీసుకోకుండా తనను అడిగేవారు లేరంటూ దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఇందుకు తగ్గట్టు సంబంధిత అధికా రులు సైతం అతనికే వత్తాసు పలకడంతో అడ్డూఅదుపు లేకుండా పోయింది. ప్రభుత్వం కేటాయించిన భూమిలో కేవ లం సాగు మాత్రమే చేసుకోవాలనేది నిబంధన. ఒకవేళ లబ్దిదారుడు సాగు చేసుకోని పక్షంలో ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీ నం చేసుకోవాలి. కానీ ఇక్కడ అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో సద రు లబ్దిదారుడు దర్జాగా భవనాన్ని నిర్మించడమే కాకుండా వాణిజ్య దుకాణాలను కూడా ఏర్పాటు చేసుకొని కావల్సినంత రాబడి పొందుతున్నాడు.ప్రభుత్వ భూమి లో యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడలేదు. ఎందుకని ఆరా తీస్తే కిందిస్థాయి నుండి ఎమ్మెల్యే వరకు అండదండలు ఉన్నాయని అధికారులే చెప్ప డం విశేషం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన అతనిపై చర్యలు తీసుకోక పోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదుపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పంచాయతీ అధికారులు ఎందుకు చర్యలు తీసు కోలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు మామూళ్ళకు తలొగ్గి అక్రమ నిర్మా ణాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు నేరం..ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసినట్లు మా దృష్టికి రాలేదు. తాను ఇటీవలే బాధ్యతలు తీసుకున్నాను.

## నేడు అంతర్జాతీయ అగ్నిమాపక సిబ్బంది దినోత్సవం

అంతర్జాతీయ అగ్నిమాపక సిబ్బందిని అంతర్జాతీయంగా వారి సేవకు గౌరవించటానికి, సేవలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకోవడానికి మరియు సెప్టెంబర్ 11 దాడులలో మరణించిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకోవడానికి మే 4 న అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం జరుపుకుంటారు . 2 డిసెంబర్ 1998న ఆస్ట్రేలియాలో బుష్‌ఫైర్‌తో పోరాడుతున్న ఐదుగురు అగ్నిమాపక సిబ్బంది మరణించిన తర్వాత, జనవరి 4, 1999న ఆస్ట్రేలియన్ అగ్నిమాపక సిబ్బంది, జేజే ఎడ్మండ్‌సన్ చేసిన ప్రతిపాదన.డిసెంబరు 2 , 1998న, ఆస్ట్రేలియాలోని విక్టోరియాలోని లింటన్ నుండి అడవి మంటలతో పోరాడుతున్న ఇతర అగ్నిమాపక సిబ్బంది సహాయం కోసం గీలాంగ్ వెస్ట్ ఫైర్ బ్రిగేడ్ యొక్క అగ్నిమాపక సిబ్బంది ప్రతిస్పందించారు . వాటర్ ట్యాంక్‌ను రీఫిల్ చేయడానికి మార్గంలో ఉన్న చలి కారణంగా గాలి దిశలో అకస్మాత్తుగా మార్పు రావడంతో అగ్నిమాపక ట్రక్‌లో మంటలు చెలరేగాయి. ఫలితంగా, ఐదు గీలాంగ్ వెస్ట్ అగ్నిమాపక సిబ్బంది మరణించారు: గ్యారీ వ్రెడెవెల్ట్, క్రిస్టోఫర్ ఎవాన్స్, స్టువర్ట్ డేవిడ్సన్, జాసన్ థామస్ మరియు మాథ్యూ ఆర్మ్‌స్ట్రాంగ్.

# ఇక చకచకా అమరావతి పనులు

విజయవాడ, మే 3,ఏపీ రాజధాని అమరావతి ప్రాధాన్యత, ప్రత్యేకత, నిర్మాణంపై సాక్షాత్తూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన కీలక వ్యాఖ్యలివి. ప్రధాని చేసిన ఈ వ్యాఖ్యలతో ఏపీకి ఒక భరోసా, రాజధాని కల సాకారమైందన్న ఒక నమ్మకం కలిగినట్లు అయింది. రాజదాని అమరావతి నిర్మాణాన్ని మనం చెయ్యాలి?మనమే చెయ్యాలని మోదీ నొక్కిమరీ చెప్పారు. అంటే ఏపీలో ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వం. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పాడ్డాయి.కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉంది. దీంతో రాజధాని నిర్మాణానికి పూచికపుల్లంతా అడ్డుకూడా రాదనేది మోదీ మాటలను బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి కావాల్సిన నిధులిచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. కావాల్సిందల్లా రాజధాని నిర్మాణం..అదీ కేంద్రం సహకారంతో ఏపీలోని కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని మోదీ స్పష్టంగా చెప్పకనే చెప్పారన్నారు.వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చుంటే ఏంటి అన్నట్లుగా?కేంద్రంలో మోదీ సర్కార్ ఉండడంతో ఇక రాజధాని అమరావతి నిర్మాణానికి ఎవరూ అడ్డుపడరని..ఏదీ అడ్డు రాదని?చక చకా రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మించుకోవాలని ఫుల్ పవర్స్ ఇచ్చేశారు ప్రధాని మోదీ. 2019 ఎన్నికల్లో జగన్ సీఎం కావడంతో అమరావతి నిర్మాణానికి ఒక్కసారిగా బ్రేకులు పడ్డాయి. మూడు రాజధానుల అంశాన్ని జగన్ తెరపైకి తేవడంతో అప్పటివరకున్న అమరావతి తెరమరుగైంది.సీన్ కట్ చేస్తే ఏపీలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో రాజధాని అమరావతిపై ఐదుకోట్ల ఆంధ్రుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. మరోసారి ప్రధాని మోదీ అమరావతి పునర్మిర్మాణ పనులను



ప్రారంభించడంతో..ఐదు కోట్ల ఆంధ్రులు కన్న కలలు ఎట్టకేలకు సాకారం కాబోతున్నాయి. ఉమ్మడి ఏపీ విభజన తర్వాత ఇన్నాళ్లూ రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఏపీకి ఇప్పుడొక రాజధాని అనేది ఖరారైంది. దీంతో ఆంధ్రుల కలల రాజధాని అమరావతి తిరిగి పురుడు పోసుకుంది. అనేక సవాళ్లు, పోరాటాల మధ్య అమరావతి పునరుజ్జీవం పొందింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి రాజధాని అమరావతి బాటలు వేయనుంది.ప్రధాని మోదీ రాకతో అమరావతి 2.0 మొదలైంది. ఏపీ రాష్ట్రంలో నవశకం మొదలైందనే చెప్పాలి. అమరావతి నిర్మాణ పనులను ఏకకాలంలో చేపట్టేలా దాదాపు 77,250 కోట్లతో అంచనాలు సిద్ధం చేసింది కూటమి ప్రభుత్వం. ఇదే క్రమంలో 49వేల కోట్ల పనులకు ఇప్పటికే టెండర్లను ఖరారు చేసింది. దీంతో రాజధాని నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోనూ వీలైనంత తొందరగా పని పూర్తి చేయాలని ఫిక్సయ్యింది.ఇదే సమయంలో రాజధాని అమరావతికి రైలు సౌకర్యం కల్పించేందుకు రైల్వే బోర్డు కూడా అంగీకారం తెలుపుతూ 2వేల 47కోట్లను మంజూరు చేసింది. ఎర్రుపాలెం-నంబూర్ మధ్య 56.53 కి.మీ. మేర రైల్వే లైన్ రానుంది. అదేవిధంగా 189.4 కి.మీ. పొడవున అమరావతి అవుటర్ రింగ్ రోడ్ ను 16,310 కోట్లతో చేపట్టేందుకు కేంద్రం ఆమోదించింది. దీనికి సంబంధించిన ఖర్చును భరించేందుకు కేంద్రం ముందుకొచ్చింది.మొత్తానికి కేంద్రం సహకారంతో అమరావతి నిర్మాణ పనులు చకచకా సాగిపోనున్నాయి. దీంతో ఏపీ రాజధాని అమరావతి కల అతి త్వరలోనే సాకారం కాబోతుంది. మరో మూడు, మూడున్నరేళ్లలో అమరావతి ఓ అందమైన రూపాన్ని సంతరించుకోనుంది. దీని కోసం ఐదు కోట్ల ఆంధ్రులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

# అధ్యాత్మికత కంటే ఆదాయంపైనే అధికారులు దృష్టి

విజయవాడ, మే 3, ఏపీ దేవాదాయ శాఖను దేవుడే రక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. భక్తి విశ్వాసాలను కాపాడాల్సిన దేవాదాయ ధర్మాదాయ శాఖలో అధ్యాత్మికత కంటే ఆదాయంపైనే అధికారులు దృష్టి సారిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో సాగాల్సిన పాలనను ఇంఛార్జిలకు అప్పగించడం వెనుక మతలబు ఏమిటో తెలియాల్సి ఉంది.ఏపీ దేవాలయాల్లో వరుస ప్రమాదాల్లో భక్తులు ప్రాణాలు కోల్పవడానికి దేవాదాయ శాఖకు సరైన సారథి లేకపోవడమేననే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో గత కొన్నేళు ్గా ఇంఛార్జిలతో దేవాదాయ శాఖను నడిపించడమే సమస్యకు మూల కారణంగా కనిపిస్తోంది.దేవుడి దర్శనాలకు వచ్చిన భక్తులు ప్రమాదాల్లో మరణిస్తున్న ఏపీ దేవాదాయ శాఖలో మాత్రం చలనం రావడం లేదు. ప్రమాదాలపై విచారణ కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం మినహా దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసే ప్రయత్నాలు మాత్రం జరగడం లేదు.సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో భక్తులు చనిపోవడం అందరిని కలిచి వేసింది. రాష్ట్రంలోని ఏ గ్రేడ్ దేవాలయాల్లో ఒకటైన సింహాచలం దేవస్థానానికి ఇప్పటి వరకు పూర్తి స?థాయి ఈవో లేరు. సింహాచలం దేవస్థానానికే కాదు ఏపీ దేవాదాయ శాఖకు కూడా పూర్తి స్థాయి కమిషనర్ లేరు.రాష్ట్రంలో అత్యంత కీలకమైన దేవస్థానాల్లో సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఒకటి. ప్రస్తుతం దేవాదాయ శాఖ కమిషనర్గా ఉన్న రామచంద్రమోహన్ కూడా గతంలో అక్కడ ఈవోగా పనిచేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రి, శ్రీకాళహస్తి, అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, సింహాచలం వంటి ఆలయాలకు దేవాదాయ శాఖలో సీనియర్లుగా ఉన్న అధికారులను ఈవోలుగా నియమిస్తారు.స్వతంత్ర సంస్థగా ఉన్న టీటీడీకి మాత్రమే ప్రస్తుతం ఐఏఎస్ అధికారి ఈవోగా ఉన్నారు. ఏడు ప్రధాన ఆలయాల్లో ద్వారకాతిరుమల, కనకదుర్గమ్మ ఆలయాలకు తప్ప సింహాచలం, అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాలకు రెవెన్యూ అధికారులే ఈవోలుగా ఉన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ఆలయాలను దేవాదాయ శాఖ అధికారులు ఆదాయ వనరులుగా మార్చేసుకున్నారనే విమర్శలు ఉన్నాయి.దేవాదాయ శాఖ కమిషనర్లుగా ఐఏఎస్ అధికారుల్ని నియమిస్తే అక్రమాలు సాగవనే ఉ ద్దేశంతోనే వారిని నియమించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.సింహాచలంలో వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతారని తొలుత జీవో విడుదల చేశారు. ప్రధాని పర్యటన, అమరావతి రాజధానిలో కార్యక్రమాల నేపథ్యంలో చివరి నిమిషంలో ముఖ్యమంత్రి సింహాచలం పర్యటన రద్దు అయ్యింది. ఆయన స్థానంలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఆనం సింహాచలం చందనోత్సవానికి హాజరు కాలేదుదేవాదాయ శాఖకు కమిషనర్ నియామకం విషయంలో కొందరు చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ శాఖకు మంత్రిగా ఆనం రాంనారాయణ రెడ్డి ఉన్నా, ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఓ మంత్రి ఓఎస్డీ దేవాదాయ శాఖలో ఇంచార్జి కమిషనర్ నియామకంలో చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారులతో సాగాల్సిన పాలనా వ్యవహారాలు ఇంచార్జితో సాగడం వెనుక బడా నేతల స్కెచ్ ఉందనే ఆరోపణలున్నాయి.దేవాదాయ శాఖ పరిధిలో కోట్లాది రుపాయల ఆస్తులు, భూములు ఉ ంటాయి. వీటన్నింటి సంరక్షణ బాధ్యతలు కమిషనర్ చేతుల్లోనే ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భూములు వివాదాల్లో ఉన్నాయి. కోర్టు తీర్పులు ఉన్నా అన్యాక్రాంతమైన భూముల్ని స్వాధీనం చేసుకునే విషయంలో దేవాదాయ శాఖ చోద్యం చూస్తోంది.ప్రభుత్వానికి పెద్ద సంఖ్యలో దేవాదాయ భూముల అన్యాక్రాంతం అవుతున్న ఘటనలపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ ఫిర్యాదులను పర్యవేక్షించే అధికారులు వాటిని పరిష్కరించకుండా అడ్డు పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల్ని తమ చెప్పు చేతుల్లో ఉంచుకుని చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.దేవాదాయ శాఖలో ఇంచార్జిలకు బాధ్యతలు అప్పగించిన తర్వాత పలు వివాదాస్పద భూముల వ్యవహారాలు తెరపైకి వచ్చాయి. విజయవాడలో వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూములను కారుచౌకగా యాభై ఏళ్లకు లీజుకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అభ్యంతరం చెప్పడంతో ఆ ఫైల్ నిలిచిపోయింది. ఈ భూముల వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల ఒత్తిడి ఉందనే ఆరోపణలు ఉన్నాయి.విజయవాడ పటమటలో ఉన్న నల్లూరి వారి సత్రంకు చెందిన ఫంక్షన్ హాల్, వెంకటేశ్వర స్వామి ఆలయాలను స్వాధీనం చేసుకోవాలని ఏపీ హైకోర్టు 2022లో ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటికీ అవి అమలు కాలేదు.

ఈ వ్యవహారంలో అర్చకులు మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ఎలాంటి వివాదం లేదని కలెక్టర్కు నివేదిక ఇచ్చారు. ట్రస్టీలతో కుమ్మక్కై దేవాదాయ శాఖ అధికారులు ఈ నివేదిక ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అర్చకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.విజయవాడ పటమటలో ఉన్న గోవిందరాజులు ఈనాం ట్రస్టుకు చెందిన భూముల్ని లీజు దారుడు జాతీయ బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.100కోట్ల రుణం తీసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖకు దానపత్రం రాసిన భూముల్ని బ్యాంకులో తాకట్టు పెట్టిన వ్యవహారంపై దేవాదాయ శాఖ అధికారులు నోరు మెదకపడం లేదు. బ్యాంకు అధికారులు కూడా ఫిర్యాదు చేయకు పోవడం అనుమానాలకు తావిస్తోంది.లక్షల ఎకరాల భూములతో కోట్లాది రుపాయలు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నా వాటిని సంరక్షించడం కంటే అయినకాడికి సొమ్ము చేసుకుందామనుకునే ధోరణి దేవాదాయ శాఖ ఉద్యోగుల్లో కనిపిస్తోంది.దేవాదాయశాఖలో కమిషనర్గా ఉన్న ఎస్.సత్యనారాయణను బదిలీ చేసిన తర్వాత ఐఏఎస్ అధికారిని ఆ పోస్టులో నియమించలేదు. అదనపు కమిషనర్-2గా ఉన్న రామచంద్ర మోహన్కు ఇన్చార్జి కమిషనర్గా బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలో ప్రధాన దేవాలయమైన కనకదుర్గ ఆలయానికి కూడా ఆయనే ఇన్చార్జి ఈవోగా ఉన్నారు.దేవాదాయ శాఖలో 11 ఆర్జేసీ పోస్టులున్నాయి. డైరెక్టుగా డిప్యూటీ కమిషనర్ల నియామకం చేపట్టి, అసిస్టెంట్ కమిషనర్లకు డిప్యూటీ కమిషనర్లుగా పదోన్నతులు కల్పిస్తే.. తర్వాత రెండేళ్లకు వాళ్లకు ఆర్జేసీగా పదోన్నతులు లభిస్తాయి. ప్రస్తుతం దేవాదాయ శాఖలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి, త్రినాథ్రావు, చంద్రశేఖర్ ఆజాద్ మాత్రమే రెగ్యులర్ ఆర్జేసీలు.రీజినల్ జాయింట్ కమిషనర్లలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి ఈ ఏడాది, త్రినాథ్రావు, ఏడీసీ చంద్రకుమార్ వచ్చే జనవరిలో పదవీవిరమణ చేస్తారు. మిగిలిన ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్ పై గతంలో ఏసీబీ దాడులు జరిగాయి.విశాఖపట్నంలోని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున క్యూలైన్ పై గోడ కూలి ఏడుగురు మృతి చెందడానికి గల కారణాలపై విచారణ జరిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది.దుర్ఘటన అనంతరం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రూ.300 దర్శన మార్గం ప్రవేశ ద్వారం నుంచి సుమారు 200 మీటర్ల దూరంలో బస్టాప్ సమీపంలోని కొండపై గోడ కూలింది.పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీలో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ) ఆకే రవికృష్ణ, ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఇరిగేషన్) ఎం.వెంకటేశ్వర్రావు సభ్యులుగా ఉంటారు.ఈ ఉత్తర్వులు జారీ చేసిన 72 గంటల్లోగా కమిటీ తన ప్రాథమిక నివేదికను సమర్పించాలని, 30 రోజుల్లోగా పరిశోధనలు, సిఫార్సులతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# అమరావతిపైనే బాబు కోటి ఆశలు

విజయవాడ, మే 3, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలల రాజధానికి మరి కొద్ది క్షణాల్లో శంకుస్థాపన జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి వచ్చి మరీ పాల్గొంటున్నారు. ముందుగా సేకరించిన 33 వేల ఎకరాలకు తోడు మరో 44 వేల ఎకరాలను సేకరించి దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఇందుకోసం ఎంతదూరమైనా వెళ్లేందుకు ఆయన సిద్ధపడుతున్నారు. విమర్శలను సయితం పక్కన పెట్టి రాజధాని నిర్మాణం పూర్తయితే వచ్చేకిక్కు కోసం ఆయన వెయిట్ చేస్తున్నారు. తాను హైదరాబాద్ లో సైబరాబాద్ ను డెవలెప్ చేసినప్పుడు వచ్చిన ఇమేజ్ కు మించి అమరావతి నిర్మాణంతో రావాలని నాయుడుగారు భావిస్తున్నారు. అందుకోసం లక్షల కోట్ల రూపాయలను వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు. తొలిదశలోనే దాదాపు నలభై మూడు వేల కోట్ల రూపాయల విలువైన పనులకు నేడు శంకుస్థాపన జరగుతుంది. ఇంకా రాజధాని ప్రాంతంలో నవనగరాల నిర్మాణంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తే చాలు ఇక తన జీవితం చరితార్థమవుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే వందలకోట్ల రూపాయలు వెచ్చించి ఇంత ఆర్భాటంగా చంద్రబాబు నాయుడుఅమరావతి రాజధాని పనులకు శంకుస్థాపన మళ్లీ చేయనున్నారు. దీనికి రీ లాంచింగ్ అని పేరు పెట్టినా అమరావతికి హైప్ తెచ్చేందుకే మరోసారి శంకుస్థాపనలు చేయిస్తున్నారన్నది వాస్తవం. . దాదాపు డెబ్భయి ఏడు ఎకరాలు ఒక్క రాజధానిలో ఉండటంతో పాటు విజయవాడ, గుంటూరు నగరాలను కలిపితే ఇక ఏపీకి తిరుగుండదని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అప్పుడు పెట్టుబడుల కోసం తాము కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదని, వాటంతట అవే వచ్చిపడతాయన్న నమ్మకంతో ఏపీ సీఎం ఉన్నారు. మరోవైపు వీలయినంత త్వరగా కేంద్ర ప్రభుత్వ సంస్థలను కూడా ఏర్పాటు చేసే విధంగా సహకరించాలంటూ నేడు మోదీని చంద్రబాబు నాయుడు కోరనున్నారు. ఇప్పటకే కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి అనేక ప్రముఖ సంస్థలు ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరనున్నారు. దీంతో పాటు రైతులు ప్లాట్లుగా ఇచ్చిన భూమి పోగా ప్రభుత్వానికి భారీగా వేలాది ఎకరాలు మిగలనున్నాయి. ఈ మిగిలిపోయిన ఎకరాలను వేలం వేసినా రాజధాని నిర్మాణం కోసం చేసిన ఖర్చు వెనక్కు తిరిగి వస్తుందని చంద్రబాబు అంచనా. అందుకే తెగించి ఆయన ఈ నిర్ణయం తీసుకునట్లే కనపడుతుంది. వేగంగా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసిన తర్వాత తనకు ఇంకేమీ ఆశ మిగలదని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అంటే ఆయన అమరావతి నిర్మాణాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో అర్థమవుతుంది. రాజధాని అమరావతి పూర్తయిన తర్వాత తనను తెగిడిన వాళ్లు కూడా ఖచ్చితంగా పొగుడ్తారని ముందుకు చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది తెలియాలంటే మరో మూడేళ్ల కాలం వెయిట్ చేయాల్సిందే.

# వైఎస్ భారతి స్కూల్ గురించి తెలుసా

కడప, మే 3, పులివెందుల ప్రాంతంలో వెంకటప్ప స్కూలు చాలా ఫేమస్. వెంకటప్ప.. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి గురువు. వెంకటప్పపై గౌరవంతో దీన్ని ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉ చితంగా అందించాలనే ఉద్దేశంతో.. వైఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ పాఠశాలను జగన్ 2007-08 విద్యా సంవత్సరంలో ప్రారంభించారు.ఈ పాఠశాల పులివెందులలోని భాకరాపురం వైఎస్ జగన్ ఎస్టేట్లో 15 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. అత్యాధునిక వసతులతో దీన్ని నిర్మించారు. వైఎస్ భారతి ఈ పాఠశాల కరస్పాండెంట్గా వ్యవహరిస్తున్నారు. పాఠశాలలో అర్హులైన పేద విద్యార్థులందరికీ ఉచితంగా విద్య, దుస్తులు, పుస్తకాలు, ఇతర ఫీజులను వైఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించారు. దీనికి భారీ స్థాయిలో స్పందన వచ్చింది.ఈ పాఠశాలను వైఎస్ రాజశేఖర రెడ్డి గురువు వెంకటప్ప జ్ఞాపకార్థంగా స్థాపించారు.పేద, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేశారు.ఈ పాఠశాల 2007-08 విద్యా సంవత్సరం నుండి కార్యకలాపాలు ప్రారంభించింది.వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పాఠశాల నడుస్తోంది.

ప్రత్యేకతలు..

ఇది ఇంగ్లీష్ మీడియం పాఠశాల.

పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్య, ట్యూషన్ ఫీజు, పరీక్ష ఫీజు, యూనిఫాం, పుస్తకాలు అందిస్తారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న స్థానిక పిల్లలు ప్రవేశానికి అర్హులు.

ఈ పాఠశాలలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఇందులో 46 తరగతి గదులు, ఒక లైబ్రరీ, ఒక సైన్స్ ల్యాబ్, ఒక యాక్టివిటీ రూమ్, ఒక రీడింగ్ హాల్, ఒక ఆడియో విజువల్ రూమ్ ఉన్నాయి.

విద్యార్థుల రాకపోకల కోసం రెండు బస్సులు అందుబాటులో ఉ న్నాయి.

పాఠశాలలో కంప్యూటర్ విద్యను కూడా అందిస్తారు.

విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.ఆంగ్లంలో ప్రత్యేక వేసవి శిక్షణ కూడా ఇస్తారు.

పాఠశాల కరస్పాండెంట్ వైఎస్ భారతి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తారు.

నెలలో రెండుసార్లు పాఠశాలను సందర్శిస్తారు.

ఈ పాఠశాల ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్కు అనుబంధంగా ఉంది.

ఇది కో-ఎడ్యుకేషనల్ (బాలురు, బాలికలు కలిసి చదువుకునే) పాఠశాల.

పూర్తి వివరాలు..

స్థలం- భాకరాపురం, పులివెందుల, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 516390

విస్తీర్ణం- 15 ఎకరాలు

మౌలిక సదుపాయాల వ్యయం రూ.5 కోట్లు

తరగతులు- ప్రాథమిక, ఉన్నత పాఠశాల

బోధనా మాధ్యమం- ఆంగ్లం

గుర్తింపు- ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్

యాజమాన్యం- వైఎస్ఆర్ ఫౌండేషన్

ఉపాధ్యాయులు- 44

బోధనేతర సిబ్బంది- 31

# పట్టుకోండి చూద్దాం...

నెల్లూరు, మే 3, కాకాణి గోవర్ధన్ రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఏప్రిల్ మూడో తేదీన ఆయన పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకూ ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన మాత్రం దొరకడం లేదు. హైకోర్టులో కాకాణి గోవర్ధన్ రెడ్డి ముందస్తు బెయిల్ తిరస్కరించడంతో ఆయన అప్పటి నుంచి అదృశ్యమయ్యారు. అప్పటి నుంచి దాదాపు ఏడు బృందాలు పోలీసులు నిరంతరం గాలిస్తున్నాయి. ఎక్కడా ఆయన ఆచూకీ దొరకడం లేదు. గత కొన్ని రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి కనిపెట్టలేకపోవడంతో పోలీసులపై ప్రభుత్వం పెద్దలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. దాదాపు నెల రోజుల నుంచి కాకాణి తప్పించుకుతిరుగుతున్న పట్టుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. హైకోర్టులో కూడా ఆయనకు ముందస్తు బెయిల్ రాకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి తప్పించుకుతిరుగుతుండటంతో నెల్లూరు, హైదరాబాద్, చెన్నై ప్రాంతాలకు వెళ్లిన పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. ఎస్టీ, ఎస్టీ కేసు కూడా నమోదయింది. విచారణకు హాజరు కాకుండా ఉన్న కాకాణిని ఎలాగైనా అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఎన్నిమార్లు ఇంటికి వెళ్లినా కుటుంబ సభ్యుల నుంచి మాత్రం ఒకటే సమాధానం. తమకు తెలియదని, కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో పాటు ఆయన ఎక్కడకు వెళ్లారన్నది అర్థం కాకుండా ఉంది.

# చిన్నారులకు ఆధార్ క్యాంపులు

తిరుపతి, మే 3, ఏపీలో ఆరేళ్ల లోపు చిన్నారులందరికీ ఆధార్ కార్డు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టింది. ఈ మేరకు మే నెలలో రెండు విడతలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలను నిర్వహించనున్నారు. మొదటి విడత మే 5వ తేదీ నుంచి ప్రారంభమై 8వ తేదీ వరకు కొనసాగుతుంది. రెండవ విడత మే 12వ తేదీ నుంచి మొదలై 15వ తేదీ వరకు జరుగుతుంది. ఈ ప్రత్యేక శిబిరాలు గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంటాయి.చిన్నారులకు ఆధార్ నమోదు చేయించడం చాలా సులభమైన ప్రక్రియ. తల్లిదండ్రులు కేవలం తమ పిల్లల జనన ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని శిబిరానికి హాజరైతే సరిపోతుంది. సచివాలయ సిబ్బంది అక్కడ ఉచితంగా ఆధార్ నమోదు ప్రక్రియను పూర్తి చేస్తారు. ఎటువంటి అదనపు పత్రాలు లేదా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు జనన ధ్రువీకరణ పత్రాలు పొందిన 1.07 లక్షల మంది పిల్లలకు ఇంకా ఆధార్ నమోదు పూర్తి చేయాల్సి ఉంది. ఈ ప్రత్యేక శిబిరాల ద్వారా వీలైనంత ఎక్కువ మంది పిల్లలకు ఆధార్ అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒకవేళ మీ ఆరేళ్ల లోపు పిల్లలకు ఇదివరకే ఆధార్ కార్డు ఉన్నట్లయితే ఆ విషయాన్ని సంబంధిత సచివాలయ సిబ్బందికి తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనివల్ల డేటా కచ్చితంగా తెలుస్తోంది.

ఆధార్ కార్డు అనేది భారతదేశంలో ఒక ముఖ్యమైన గుర్తింపు పత్రం. ఇది పిల్లలకు అనేక ప్రభుత్వ పథకాలు,సేవలను పొందడానికి అవసరం. ముఖ్యంగా పాఠశాలల్లో ప్రవేశాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను పొందడానికి ఆధార్ తప్పనిసరి. భవిష్యత్తులో కూడా అనేక అవసరాలకు ఇది ఉపయోగపడుతుంది.

ప్రత్యేక శిబిరాల పూర్తి షెడ్యూల్:

మొదటి విడత: మే 5, 6, 7, 8 తేదీలు

రెండవ విడత: మే 12, 13, 14, 15 తేదీలు

ఈ తేదీల్లో మీ సమీపంలోని గ్రామ లేదా వార్డు సచివాలయానికి మీ పిల్లల జనన ధ్రువీకరణ పత్రంతో వెళ్లి ఆధార్ నమోదు చేయించుకోవాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# కాల్చిన మొక్కజొన్న తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.



వర్షాకాలంలో వేడివేడి కాల్చిన మొక్కజొన్న తినడం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది కదా! కానీ, దీని వెనుక దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీకు తెలుసా? కాల్చిన మొక్కజొన్నలో పుష్కలంగా ఉండే పోషకాలు మన శరీరానికి ఎన్నో మేలు చేస్తాయి. ఇది పౌష్టికమైన ఆహారంగా మాత్రమే కాకుండా, రుచికరమైన తినుబండారంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఇది విటమిన్లు, ఖనిజాల కలయికతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. 1. అధిక మోతాదులో ఫైబర్ కాల్చిన మొక్కజొన్నలో మేలైన పీచ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపడంలో కూడా ఇది సహాయపడుతుంది. దీనిలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను నివారిస్తుంది. "పొట్టు మినపప్పును పక్కన పెట్టేస్తున్నారా? అయితే ఎంత నష్టపోతున్నారో తెలుసా?" 2. హృదయ ఆరోగ్యానికి మేలు ఇందులో ఉండే మంచి కొవ్వులు, ఫైటోన్యూట్రియెంట్లు రక్తనాళాల కాఠిన్యాన్ని తగ్గిస్తాయి. ఇది హృదయ సంబంధ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఉన్న సహజ కార్బోహైడ్రేట్లు శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. ఇది ప్రత్యేకంగా శారీరకంగా శ్రమ చేసే వారికి ఎంతో ఉపయోగకరం. 3. యాంటీ ఆక్సిడెంట్లు మొక్కజొన్నలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి, వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తాయి. చర్మానికి ఆరోగ్యకరమైన కాంతి అందించడంలో కూడా ఇది సహాయపడుతుంది. కాల్చిన మొక్కజొన్నలో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉన్నాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. 4. రోగ నిరోధక శక్తి పెంపు కాల్చిన మొక్కజొన్నలో విటమిన్ సి (ఎతిబిజీఎతిని అ) ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలపరచడంలో సహాయపడుతుంది. దీనిలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ రోగులు దీన్ని మితంగా తీసుకుంటే లాభపడతారు. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?"వారి గుడిలో గందరగోళం సృష్టించిన దుండగులు.. కఠినంగా శిక్షించాలని డిమాండ్ । ౡనివతినిటతిజీ 5. బరువును అదుపులోకి కాల్చిన మొక్కజొన్నలో తక్కువ కేలరీలు ఉంటాయి. ఇది పొట్ట నిండిన భావనను కలిగిస్తే, బరువు తగ్గే ప్రణాళికలో ఉన్నవారికి ఇది సరైన ఆహారంగా మారుతుంది. అయితే వీటిని మితంగానే తీసుకోవడం ఆరోగ్యకరం. కానీ కొన్నిసార్లు మొక్కజొన్న తిన్నప్పుడు పీచు మోతాదుతో జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కాల్చిన మొక్కజొన్న పౌష్టిక విలువలతో నిండిపోయి ఉంటుంది. ఇది ఆరోగ్యం మెరుగుపరచడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జ్యూసులు, స్నాక్స్ స్థానంలో కాల్చిన మొక్కజొన్నను తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఉత్తమ ఎంపిక. మొక్కజొన్నను పిండి చేసి, దోసెలు, ఇడ్లీలు తయారు చేయవచ్చు.

# పొట్టు మినపప్పును పక్కన పెట్టేస్తున్నారా? అయితే ఎంత నష్టపోతున్నారో తెలుసా?



పొట్టు మినపప్పు, అనగా గింజ తొక్కు తొలగించకుండా ఉంచిన మినపప్పు. ఈ పొట్టు మినపప్పు కు భారతీయ ఆహారంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఇది ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే పప్పులలో ఒకటిగా గుర్తించబడింది. పప్పుల శ్రేణిలో రుచికరమైన వంటకాలకు ఇది వాడుతారు. ఇది పోషక పదార్థాల్లో సమృద్ధిగా ఉండి ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయప డుతుంది. సంప్రదాయ వంటకాలల ో దీనికి విశేష స్థానం ఉంది. పొట్టు మినపప్పులో ఉండే పోషకాలు శరీర కండరాల అభివృద్ధి కోసం అత్యవసరమైన ప్రోటీన్లు సమృద్ధిగా ఉన్నాయి. జీర్ణశక్తి కోసం దీనిలో ఉన్న ఆహార ఫైబర్ ఉపయోగ ఁపడుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీనిలో ఉండే క్యాల్షియం, మెగ్నీషియం, ఎముకల ఆరోగ్యానికి పెంపొ ందిస్తాం ఖ.ముఖ్యంగా ః విటమిన్లు, శక్తిని అందించడంలో, మెదడు కార్యకలాపాలను పెంపొం దించడ ఁంలో తొడ్పడతాయి. గాల్‌బ్లాడర్‌లో స్టోన్స్ ఎందుకు ఏర్పడతాయి..? సర్జరీ తప్పనిసరా..?" పొట్టు మినపప్పు ప్రయోజనాలు 1. జీర్ణశక్తి మెరుగుదల పొట్టు మినపప్పులో ఫైబర్ అధికంగా ఉండడం వలన జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. పేగుల్లో వ్యర్థాలను సులభంగా బయటకు పంపే విధంగా ఇది సహాయపడుతుంది. 2. రక్తహీనత నివారణ ఐరన్ అధికంగా ఉండటం వలన రక్తహీనత సమస్యతో బాధపడే వారికి ఇది మంచిదిగా పనిచేస్తుంది. గర్భిణీ స్త్రీలు కూడా దీనిని తీసుకోవడం వల్ల ఉపయోగాలు పొందవచ్చు. 3. శక్తి పెంపొందిస్తుంది. ప్రోటీన్ ఎక్కువగా ఉండడం వలన శక్తి వినియోగానికి, కండరాల బలవృద్ధికి ఉపయోగపడుతుంది. క్రమం తప్పకుండా పొట్టు మినపప్పు వాడటం వలన శరీరం శక్తివంతంగా ఉంటుంది. "దోసకాయ తింటున్నారా? అయితే ఇవి తెలుసుకోండి!" 4. చర్మ ఆరోగ్యం పొట్టు మినపప్పులో ఉండే పోషకాల వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది చర్మ కణాల పునరుద్ధరణకు సహాయపడుతుంది. ఇందులో ఉన్న కల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఎముకల పటుత్వానికి పెంపొందిస్తాయి. 5. రక్తపోటు నియంత్రణ పొట్టు మినపప్పులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాకుండా పొట్టు మినపప్పులో ఉండే బి-విటమిన్లు , ఇతర ఖనిజాలు మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇది మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. 6. హృదయ ఆరోగ్యం ఫైబర్ అధికంగా ఉండటం వలన పొట్టు మినపప్పు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. "మతిమరుపును తగ్గించే ఆయుర్వేద మూలికలు.. తరచూ తీసుకుంటే..?" ఎలా వాడాలి. పొట్టు మినపప్పును గారెలు, దోశలు వంటి వంటకాలలో వాడవచ్చు. రోజువారీ భోజనంలో చిన్న పరిమాణంలో తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే పొట్టు మినపప్పు వల్ల కలిగే నష్టాలు కూడా ఉన్నాయి. కొంతమందికి పొట్టు మినపప్పు జీర్ణించుకోవడం కష్టంగా ఉంటుంది. మరికొందరికి అలర్జీ కలిగించవచ్చు. ఏది ఏమైనా గాని క్రమం తప్పకుండా పొట్టు మినపప్పును ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

# మొటిమలు గిల్లుతున్నారా..?అయితే జరిగేది ఇదే..!

మొటిమలు అనేది చర్మంపై ఏర్పడే చిన్న చిన్న గుండ్రని గడ్డలు. ఇవి చాలా సాధారణమైన చర్మ సమస్య.మొటిమలు ఎందుకు వస్తాయి?మొటిమలు చర్మంపై ఉన్న చిన్న రంధ్రాలు (రోమ కుదుళ్ళు) మూసుకుపోయినప్పుడు ఏర్పడతాయి. ఈ రంధ్రాలలో సేబం అనే నూనె ఉత్పత్తి అవుతుంది. అదనపు సేబం మరియు చనిపోయిన చర్మ కణాలు కలిసి రంధ్రాలను మూసివేస్తాయి. ఈ మూసుకుపోయిన రంధ్రాలలో బ్యాక్టీరియా పెరిగి, మొటిమలు ఏర్పడతాయి. అవి ఎంత బాధించినా వాటిని గిల్లడం మంచిది కాదు. ఎందుకంటే మొటిమలు గిల్లితే చాలా సమస్యలు వస్తాయి. మొటిమలు గిల్లడం వల్ల వచ్చే నష్టాలు: మొటిమలు గిల్లితే చర్మం లోపలికి బ్యాక్టీరియా వెళ్లి ఇన్ఫెక్షన్ అవుతుంది. దీంతో మొటిమలు మరింత పెరిగి, నొప్పి ఎక్కువగా



అవుతుంది.మొటిమలు గిల్లితే మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు కొన్నిసార్లు శాశ్వతంగా ఉండిపోతాయి.మొటిమలను గిల్లితే చర్మం లోపల జలుబు గడ్డలు ఏర్పడతాయి. ఇవి తొలగించడం కష్టం.మొటిమలు గిల్లితే మొటిమల సంఖ్య పెరుగుతుంది. ఇది మొటిమల సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.మొటిమలు గిల్లితే చర్మం మీద చిన్న చిన్న గుంటలు ఏర్పడతాయి. ఇవి చర్మాన్ని ముడతలు పడేలా చేస్తాయి.మొటిమలు వల్ల ఇప్పటికే ఆత్మవిశ్వాసం తగ్గి ఉంటుంది. వాటిని గిల్లితే మరింత బాధపడతారు. " లోదుస్తులు ధరించి పడుకుంటే అంతే సంగతి..!" మొటిమలను ఎలా నిర్వహించాలి? రోజుకు రెండుసార్లు మంచి ఫేస్ వాష్‌తో ముఖం కడుక్కోవాలి.చాక్లెట్లు, కొవ్వు ఆహారం, ఫాస్ట్ ఫుడ్ తినడం తగ్గించాలి.నీరు శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపిస్తుంది.ఎండలో వెళ్ళేటప్పుడు సన్‌స్క్రీన్ వాడాలి.తగినంత నిద్ర చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.మొటిమల సమస్య తీవ్రంగా ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి.మొటిమలు గిల్లడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. బదులుగా చాలా నష్టాలు వస్తాయి. కాబట్టి మొటిమలను గిల్లకుండా ఉండటానికి ప్రయత్నించాలి.

# చికెన్ పచ్చడి తింటున్నారా..?



చికెన్ పచ్చడి అంటే తెలుగు వారికి పండుగే! రుచికరమైన చికెన్ ముక్కలు, వేడి మసాలాల కలయిక, ఇంకొంచెం పులుపు – ఇదంతా కలిసి ఒక అద్భుతమైన రుచిని కలిగిస్తుంది. అన్నం, రోటీతో పాటు, ఇది ఎలాంటి భోజనానికి అయినా ఒక అద్భుతమైన అనుబంధం. అంతేకాకుండా, ఇది చాలా రోజులు నిల్వ ఉంటుంది కాబట్టి, ముందుగానే తయారు చేసి పెట్టుకోవచ్చు.అయితే చికెన్ పచ్చడి వల్ల కొన్ని ఆరోగ్య నష్టాలు కూడా ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. చికెన్ పచ్చడి తినడం వల్ల వచ్చే నష్టాలు: చికెన్ పచ్చడిలో ఉండే నూనె, మాంసం వల్ల కేలరీలు అధికంగా ఉంటాయి. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు పెరిగి, బరువు పెరగడానికి దారితీస్తుంది.చికెన్ పచ్చడిలో ఉండే మసాలాలు కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. ముఖ్యంగా, అజీర్ణం, గ్యాస్, అల్సర్ వంటి సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలి.కొంతమందికి చికెన్ లేదా మసాలాలకు అలర్జీ ఉండవచ్చు. అలాంటి వారు చికెన్ పచ్చడిని తీసుకోవడం వల్ల చర్మం దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదుర్కోవచ్చు.చికెన్ పచ్చడిలో ఉప్పు అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచి, హృదయ సంబంధమైన సమస్యలకు దారితీయవచ్చు. చికెన్ పచ్చడిలో ఉండే కొవ్వు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది గుండె జబ్బులు రావడానికి ప్రధాన కారణం. "ఊఎటవతీజీఎజీట: పుట్ట గొడుగుల బిర్యానీలో చికెన్ ముక్కలు..!" జాగ్రత్తలు: పరిమితంగా తీసుకోవాలి: చికెన్ పచ్చడిని పరిమితంగా, వారానికి కొన్ని సార్లు మాత్రమే తీసుకోవాలి.చికెన్ పచ్చడి తయారు చేసేటప్పుడు తక్కువ కొవ్వు గల చికెన్ ఉపయోగించడం మంచిది. ఉప్పును తక్కువగా వాడితే రక్తపోటు సమస్య తగ్గుతుంది.మసాలాలను తక్కువగా వాడితే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. చికెన్ లేదా మసాలాలకు అలర్జీ ఉన్నవారు చికెన్ పచ్చడిని తీసుకోకూడదు. ముగింపు: చికెన్ పచ్చడి ఒక రుచికరమైన వంటకం అయినప్పటికీ, దీనిని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. కాబట్టి, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం చికెన్ పచ్చడిని పరిమితంగా తీసుకోవడం మంచిది. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, మీరు తప్పకుండా మీ వైద్యుడిని సంప్రదించాలి.


# వారానికి రెండుసార్లు కన్నా ఎక్కువ తలస్నానం చేస్తున్నారా..?

తరచూ తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే అతిగా తలస్నానం చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. తరచూ తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు: జుట్టు పొడిగా మారడం: తరచూ షాంపూ వాడటం వల్ల జుట్టులోని సహజ నూనెలు తొలగిపోయి జుట్టు పొడిగా, గరుకుగా మారుతుంది. జుట్టు రాలడం: అతిగా తలస్నానం చేయడం వల్ల జుట్టు రూట్స్ బలహీనపడి జుట్టు రాలడం పెరుగుతుంది. తల చర్మం సమస్యలు: తరచూ షాంపూ వాడటం వల్ల తల చర్మం పొడిబారడం, దురద, మొటిమలు వంటి సమస్యలు తలెత్తుతాయి. " చికెన్ పచ్చడి తింటున్నారా..?" జుట్టు రంగు మారడం: కొంతమందిలో తరచూ తలస్నానం చేయడం వల్ల జుట్టు త్వరగా తెల్లబడే అవకాశం ఉంది. జుట్టుకు ప్రకాశం తగ్గడం: జుట్టులోని సహజ నూనెలు తొలగిపోవడం వల్ల జుట్టుకు ప్రకాశం తగ్గి మందంగా కనిపిస్తుంది. ఎంత తరచుగా తలస్నానం చేయాలి? జుట్టు రకం: జుట్టు పొడిగా ఉంటే వారానికి రెండు సార్లు, జిడ్డుగా ఉంటే వారానికి మూడు సార్లు తలస్నానం చేయడం సరిపోతుంది. వాతావరణం: వేసవి కాలంలో ఎక్కువగా చెమట పడుతున్నప్పుడు తరచూ తలస్నానం చేయవచ్చు. వ్యాయామం: వ్యాయామం చేసిన తర్వాత తలస్నానం చేయడం మంచిది. ముఖ్యమైన విషయాలు: షాంపూ ఎంపిక: మీ జుట్టు రకానికి తగిన షాంపూను ఎంచుకోవడం ముఖ్యం. నీటి ఉష్ణోగ్రత: వెచ్చని నీటితో తలస్నానం చేయడం మంచిది. చల్లటి నీటితో లేదా వేడి నీటితో తలస్నానం చేయడం వల్ల జుట్టుకు హాని కలుగుతుంది. కండీషనర్ వాడకం: ప్రతిసారి తలస్నానం చేసిన తర్వాత కండీషనర్ వాడటం మంచిది. నూనె మర్దన: వారానికి ఒకసారి నూనె మర్దన చేయడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ముగింపు: తలస్నానం చేయడం చాలా ముఖ్యం అయినప్పటికీ, అతిగా చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి మీ జుట్టు రకం మరియు వాతావరణాన్ని బట్టి తలస్నానం చేయడం మంచిది. "ఎవజీబీబిఎ బితిజూబ: ఈ పండ్లు తింటే వయస్సు గుర్తించలేనంత యవ్వనంగా.. నిత్య నూతనంగా.." ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా సమస్య ఉంటే తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించండి.



# వీరింట 64రోజులు అదృష్టలక్ష్మి తాండవం ఖాయం చేసిన బుధుడు!

నవగ్రహాల్లో బుధ గ్రహానికి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. గ్రహాల రాకుమారుడు గా చెప్పే బుధుడు అత్యంత శక్తివంతమైన గ్రహం. ప్రస్తుతం వృశ్చిక రాశిలో కొనసాగుతున్న బుధుడు జనవరి 4వ తేదీ వరకు వృశ్చిక రాశిలోనే సంచారం చేస్తూ కొన్ని రాశుల వారికి అఖండ ధన యోగాన్ని వరంగా ఇస్తున్నాడు. 64 రోజులు బుధ సంచారం సహజంగా ఏ రాశిలో అయినా మూడు వారాలకు మించి సంచరించని బుధుడు ఈసారి వృశ్చిక రాశిలో 64 రోజులు పాటు సంచారం చేస్తున్నాడు. దీంతో కొన్ని రాశుల వారికి ఊహించని ప్రయోజనాలను ఆర్థిక లాభాలను కలిగిస్తున్నాడు . జనవరి నాలుగో తేదీ వరకు బుధ సంచారంతో అదృష్టం కలిసి వచ్చే ఆ రాశులు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. "కొత్త సంవత్సరంలో పులి పంజాను చీల్చి కోటీశ్వరులయ్యే రాశులు వీరే" వృషభరాశి వృషభ రాశి వారికి వృశ్చిక రాశిలో బుధ గ్రహ సంచారం కలిసివస్తుంది. జనవరి 4వ తేదీ లోపు వృషభ రాశి వారికి శుభ ఫలితాలు రానున్నాయి. ఆర్థిక సమస్యల నుంచి విముక్తి లభించడమే కాకుండా వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో పురోగతి కనిపిస్తుంది. పెళ్ళికాని వారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. కర్కాటక రాశి కర్కాటక రాశి వారికి వృశ్చిక రాశిలో బుధ సంచారం అదృష్టాన్ని ఇస్తుంది. కర్కాటక రాశి జాతకులకు ఆస్తి, గృహ సంబంధిత విషయాలలో వివాదాలు పరిష్కారం అవుతాయి. వర్తక వ్యాపారాలు చేసే వారికి ఆర్థిక లాభాలు వస్తాయి. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కొత్త వ్యక్తులతో పరిచయాలు మీకు మంచి ఫలితాలను ఇస్తాయి. ఉద్యోగ జీవితం ప్రయోజనకరంగా ఉంటుంది.




# ప్రభాస్ ఫ్యాన్స్ కన్ఫ్యూజన్.. క్లారిటీ వచ్చేది అప్పుడే!

: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తున్నారు. ఆయన అంగీకరించిన దాదాపు అన్ని సినిమాలు అంటే ఒక్క స్పిరిట్, ప్రశాంత్ వర్మ ప్రాజెక్ట్, సలార్ 2 తప్ప అన్ని సెట్స్‌పైనే ఉన్నాయి. అయితే ప్రభాస్ ప్రాజెక్ట్‌లపై వరుసగా నెట్టింట రక రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మారుతి డైరెక్షన్‌లో తొలి సారి నటిస్తున్న హారర్ కామెడీ 'ది రాజా సాబ్' రిలీజ్‌కు రెడీగా ఉంది. ఫస్ట్ లుక్, గ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. దీంతో సినిమాపై అంచనాలు పెరిగిన విషయం తెలిసిందే. ప్రభాస్ ఇందులో తండ్రిగా, తనయుడిగా రెండు విభిన్నమైన క్యారెక్టర్లలో నటిస్తున్నారు.టీజర్ రెడీగా ఉంది. అయితే ప్రభాస్ డబ్బింగ్ చెప్పాలి. అప్పుడే రిలీజ్ చేస్తారు అని ఓ వార్త ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. అంతేనా హను రాఘవపూడి డైరెక్షన్‌లో ప్రభాస్ నటిస్తున్న రొమాంటిక్ లవ్ వార్ డ్రామా 'ఫౌజీ' షూటింగ్ రాకెట్ స్పీడుతో పరుగులు పెడుతోందని, ఎట్టిపరిస్థితుల్లోనూ అది ఈ ఏడాదే విడుదలవుతుందని మరో వార్త. ఇక రా డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ తెరకెక్కించనున్న 'స్పిరిట్' షూటింగ్ కోసం కొంత కాలం వేచి చూడక తప్పదని, దీనికంటే ముందు ప్రభాస్ 'హనుమాన్' ఫేమ్ ప్రశాంత్ వర్మ తెరకెక్కించనున్న మూవీని పూర్తి చేస్తాడని, ఆ తరువాతే 'స్పిరిట్'కు డేట్స్ కేటాయిస్తాడని టాక్ నడుస్తోంది..నెట్టింట వీడియో వైరల్ అంతే కాకుండా ఈ ఏడాది చివర్లో నాగ్ అశ్విన్ సరికొత్త ప్రపంచం 'కల్కి 2' మొదలవుతుందని, కొంత మంది లేదు లేదు ఎన్టీఆర్ సినిమా పూర్తి చేసి ప్రశాంత్ నీల్ 'సలార్ 2'ని స్టార్ట్ చేస్తాడని మరి కొంత మంది అంటున్నారు. దీంతో ప్రభాస్ అభిమానుల్లో కన్ఫ్యూజన్ మొదలైంది. ఏ ప్రచారం నిజం, ఏది అబద్ధం అని అంతా తలలు పట్టుకుంటున్నారు. అయితే ఈ కన్ఫ్యూజన్‌కు తెరపడాలంటే ప్రభాస్ బరిలోకి దిగాల్సిందే. ప్రస్తుతం విదేశాల్లో విశ్రాంతి తీసుకుంటున్న ప్రభాస్ త్వరలో ఇండియా తిరిగి రానున్నారు. అప్పుడే వరుస ప్రాజెక్ట్‌లపై ఓ క్లారిటీ రానుంది. ప్రభాస్ మునుపెన్నడూ లేని విధంగా, మిగతా హీరోలకు భిన్నంగా వరుసగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లు చేస్తుండటం. వాటికి డేట్స్ కేటాయిస్తూ బిజీ బిజీగా గడిపేస్తుండటం, ఇందులో ఏది ముందు పూర్తయి థియేటర్లలోకి వస్తుందనే క్లారిటీ అభిమానులకు లేకపోవడం వల్లే తాజా వార్తలు చక్కర్లు కొడుతున్నాయిని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. అయితే తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది లేదా 2026లో మాత్రం ది రాజా సాబ్' కానీ 'ఫౌజీ' కానీ విడుదల కావడం ఖాయమని ఇన్ సైడ్ టాక్. అభిమానుల డిమాండ్ కూడా అదే కావడంతో ప్రభాస్ ఈ సినిమాల విషయంలో వేగం పెంచనున్నాడని తెలుస్తోంది.





## 'హిట్ 4' హీరో కన్ఫర్మ్...నెట్టింట వీడియో వైరల్

హిట్ యూనివర్స్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేకత ఉంది. ఈ సిరీస్‌లో వచ్చిన రెండు సినిమాలు సూపర్ హిట్ కావడంతో 'హిట్ 3'పై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. హిట్ సిరీన్‌లకు సమర్పకుడిగా వ్యవహరించి ఆ సినిమాల విజయాల్లో ఓ భూమిక పోషించిన నేచురల్ స్టార్ నాని తాజా 'హిట్ ద థర్డ్ కేస్'లో నటించడం తెలిసిందే. హిట్ సిరీన్‌లకు దర్శకత్వం వహించిన శైలేష్ కొలను తాజా మూవీని డైరెక్ట్ చేశాడు. ఈ గురువారం భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా ఈ సినిమా విడుదలైంది. టీజర్, ట్రైలర్‌లతో అంచనాల్ని పెంచేసిన హిట్ 3 అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీ రిలీజ్ బిజినెస్ పరంగా ఇప్పటికే రికార్డులు సృష్టించిన 'హిట్ 3' తొలి రోజే బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్‌గా నాని క్రేజ్ కారణంగా రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టడం ఖాయం అని ట్రేడ్ వర్గాలు, ఇండస్ట్రీ ప్రముఖులు చెబుతున్నారు. కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధిశెట్టి హీరోయిన్ గా నటించిన ఈ ఈ మూవీలో కోలీవుడ్ హీరో కార్తీ అతిథి పాత్రలో నటించాడని,




హిట్ 2 ఎండింగ్‌లో నాని అర్జున్ సర్కార్‌ల ఎంట్రీ ఇచ్చిన విధంగా కార్తి ఎంట్రీ ఉంటుందని ప్రచారం జరిగింది. అయితే దీనిపై టీమ్ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కానీ కార్తి మాత్రం హిట్ 3లో నటించాడని మాత్రం ఎంతో కాలంగా వార్తలు షికారు చేస్తున్నాయి. తాజాగా ఆ వార్తలని నిజం చేస్తూ ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ వైరల్ అవుతోంది. 'హిట్ 3' క్లైమాక్స్ ఎండింగ్‌లో కార్తీ కనిపించి తనదైన పంథాలో డైలాగ్ చెప్పిన తీరు ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇందులో 'రత్నవేల్ కార్తి పాండియన్' అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కార్తి కనిపించబోతున్నాడు. 'దేశమంటే మట్టికాదోయ్ మనుషులోయ్' అంటూ శ్రీగురజాడ అప్పారావు చెప్పిన కవిత్వాన్ని కార్తి తన స్టైల్లో చెబుతూ ఎంట్రీ ఇచ్చిన తీరు ఆకట్టుకుంటోంది. కార్తీ ఎంట్రీకి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. దీన్ని షేర్ చేస్తున్న నెటిజన్‌లు అదిరింది అంటూ కామెంట్‌లు చేస్తున్నారు. కార్తీ ఎంట్రీతో 'హిట్ 4' హీరో ఎవరనే దానిపై క్లారిటీ వచ్చేసింది. దీంతో 'హిట్ 4' మరో లెవెల్‌లో ఉంటుందని, నాని ప్లానింగ్ మామూలుగా లేదని నెటిజన్‌లు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కార్తీ వీడియోనే షేర్ చేస్తున్నారు.

## హిట్: ది థర్డ్ కేస్' మూవీ రివ్యూ

నటీనటులు: నాని- శ్రీనిధి శెట్టి-సముద్రఖని- రావు రమేష్ - కోమలి ప్రసాద్ - సూర్య శ్రీనివాస్ తదితరులు సంగీతం: మిక్కీ జే మేయర్ ఛాయాగ్రహణం: సాను వర్గీస్ నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని రచన-దర్శకత్వం: శైలేష్ కొలను 'హిట్'.. 'హిట్-2' చిత్రాలతో తెలుగులో క్రైమ్ థ్రిల్లర్ జానర్లో ఒక ఫ్రాంఛైజీని క్రియేట్ చేసిన దర్శకుడు.. శైలేష్ కొలను. తొలి రెండు చిత్రాల్లో విశ్వక్సేన్.. అడివి శేష్ హీరోలుగా నటిస్తే.. ఈసారి తన నిర్మాత నానినే హీరోగా పెట్టి 'హిట్-3' చేశాడు శైలేష్. చక్కటి ప్రోమోలతో ప్రేక్షకుల్లో భారీగా అంచనాలు పెంచిన ఈ చిత్రం.. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి 'హిట్-3' ఈ అంచనాలను ఏమేర అందుకుందో చూద్దాం పదండి. కథ: అర్జున్ సర్కార్ సిన్సియర్ పోలీస్ ఆఫీసర్. అతను హోమిసైడ్ ఇంటర్వెన్షన్ టీం (హిట్)లో ఎస్పీగా పనిచేస్తుంటాడు. చాలా కోపిష్టి.. ముక్కుసూటి వ్యక్తి అయిన అర్జున్.. నేరస్థులతో చాలా కఠినంగా వ్యవహరిస్తాడు. సమాజానికి హానికరమైన వ్యక్తుల అంతు చూసే దాకా వదలడు. అతను కశ్మీర్లో పని చేస్తుండగా.. ఒక విచిత్రమైన కేసు అతడికి ఎదురవుతుంది. ఈ కేసును ఛేదించే క్రమంలో అతడికి కొన్ని ఎదురు దెబ్బలు తగులుతాయి. చివరికి అతనే హత్యలు చేసి జైలు పాలయ్యే పరిస్థితి వస్తుంది. ఇంతకీ ఈ కేసేంటి.. దాన్ని ఛేదించేందుకు అర్జున్ ఎక్కడిదాకా వెళ్లాడు.. చివరికి అతను అనుకున్నది సాధించాడా లేదా అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: తెలుగులో ఒకప్పుడు చాలా అరుదు అనదగ్గ క్రైమ్ థ్రిల్లర్ జానర్లో.. 'హిట్' పేరుతో ఒక ఫ్రాంఛైజీనే క్రియేట్ చేసి రెండు వరల్డ్ క్లాస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సినిమాలు అందించాడు శైలేష్ కొలను. ప్రేక్షకులను ఆరంభం నుంచి చివరి దాకా గెస్సింగ్ లో ఉంచుతూ.. ఊహకందని ట్విస్టులతో ఉత్కంఠ రేపుతూ 'హిట్-1'.. 'హిట్-2' వేటికవే బలమైన ముద్ర వేశాయి. ఇప్పుడు నాని రూపంలో ఇంకా పెద్ద స్టార్ ఈ ఫ్రాంఛైజీలోకి రావడంతో 'థర్డ్ కేస్' మీద అంచనాలు పెరిగిపోయాయి. శైలేష్ మార్కు ఉత్కంఠభరిత కథాకథనాలకు.. నాని పెర్ఫామెన్స్ కూడా తోడైతే సినిమా లెవెలే వేరుగా ఉంటుందని ఆశించారు ప్రేక్షకులు. 'హిట్' ఫ్రాంఛైజీలోకి నాని రావడం కచ్చితంగా పెద్ద ప్లస్. ఇంతకుముందు రెండు చిత్రాలను మించి ఇందులో హీరో క్యారెక్టర్ హైలైట్ అయింది. నాని పెర్ఫామెన్స్ గురించైతే చెప్పాల్సిన పనే లేదు. అదరగొట్టేశాడు. హీరోయిజానికి ఢోకా లేదు. ఎలివేషన్లు పేలిపోయాయి. కానీ ఒక స్టార్ రాగానే కథ కొంచెం పలుచనైపోవడమే మూడో కేసులో ప్రధాన బలహీనత. గత రెండు చిత్రాల్లో కథే హీరో. రెండింట్లోనూ క్రైమ్ ఎలిమెంట్ ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కథలో ట్విస్టులు ప్రేక్షకులను ఉత్కంఠతో ఊపేస్తాయి. కానీ ఈసారి క్రైమ్ ఎలిమెంట్.. ఇన్వెస్టిగేషన్ సాగే తీరు అనుకున్నంత ఉత్కంఠభరితంగా అనిపించవు. విలన్ వీకైపోయాడు. హీరోనే ఎక్కువ హైలైట్ అయిపోయాడు. కానీ 'హిట్-3' చూడ్డానికి కావాల్సినన్ని కారణాలున్నాయి. ముఖ్యంగా నాని ఒక్కడిని చూస్తూ రెండున్నర గంటలు ఈజీగా గడిపేయొచ్చు. ఇంతకుముందెన్నడూ చూడని హై లెవెల్ హీరోయిజంతో నాని చెలరేగిపోయాడు 'హిట్-3'లో. ఒక రకంగా చెప్పాలంటే 'హిట్-3'కి బలమూ నానీనే. బలహీనతా నానీనే. కథ సంగతి పక్కన పెడితే.. నాని క్యారెక్టర్ మాత్రం బాగా రాసుకున్నాడు శైలేష్. "క్రిమినల్స్ భూమి మీద పది అడుగుల సెల్లో అయినా ఉండాలి.. లేదా భూమి కింద ఆరడుగుల గోతిలో అయినా ఉండాలి" అంటూ ఒక సన్నివేశంలో చెప్పే డైలాగుతో హీరో పాత్ర మీద ఒక అంచనా వచ్చేస్తుంది. క్రిమినల్స్ తో అతనెంత వయొలెంట్ గా డీల్ చేస్తాడన్నది ట్రైలర్లోనే చూపించారు. సినిమాలో కూడా ఆరంభ సన్నివేశాల్లోనే తన క్యారెక్టర్ని సరిగ్గా ఎస్టాబ్లిష్ చేశాడు దర్శకుడు. యాంగర్ ఇష్యూస్ ఉన్న హీరో పాత్రలు ఇంతకుముందు చూడనవివేం కాదు కానీ.. అయినప్పటికీ నాని తనకే సొంతమైన నైపుణ్యంతో అర్జున్ సర్కార్ పాత్రను క్యూరియస్ గా మార్చాడు. అతనేం మాట్లాడతాడు.. ఎలా ప్రవర్తిస్తాడనే ఆసక్తితో ఆ పాత్రను చూస్తూ ఉండిపోతారు. అలా ప్రేక్షకులకు ఒక ఆకర్షణ మంత్రం వేసి అర్జున్ సర్కార్ పాత్రను ముందుకు తీసుకెళ్లాడు నాని. ఐతే దర్శకుడి ఫోకస్ కూడా నాని మీదే ఎక్కువగా ఉండడంతో కథ అంత పకడ్బందీగా తయారు కాలేదేమో అనిపిస్తుంది. అంత సహజంగా.. ఉత్కంఠ రేకెత్తించేలా క్రైమ్ ఎలిమెంట్.. దాని తాలూకు సెటప్ లేకపోవడం 'హిట్-3'కి ప్రతికూలంగా మారింది. దేశవ్యాప్తంగా వేర్వేరు చోట్ల ఒకే రకమైన హత్యలు జరగడం.. దాన్ని హీరో ఛేదించే ప్రయత్నం చేయడం.. ఇదంతా ఎన్నో క్రైమ్ థ్రిల్లర్ సినిమాల్లో చూసిన సెటప్పే. ఐతే ఈ హత్యల వెనుక మోటివ్ కొంచెం భిన్నంగా అనిపించడంతో ఈ క్రైమ్ ఎలిమెంట్ మొదట్లో క్యూరియాజిటీస్ గానే ఉంటుంది.




## ఆషిష్ 'దేత్తడి' ఫస్ట్ లుక్..

సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ తమశ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న 60వ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. తమ వారసుడు ఆశిష్ హీరోగా అత్యంత భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. రౌడీ బాయ్స్ మూవీతో హీరోగా పరిచయమైన ఆశిష్ తరువాత 'లవ్ మీ' పేరుతో హారర్ థ్రిల్లర్‌లో నటించడం, అది ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని మెప్పించలేకపోవడం తెలిసిందే. దీంతో కొంత విరామం తీసుకున్న ఆశిష్ సరికొత్త కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకోవాలనే ఉద్దేశ్యంతో కొత్త కథను ఎంచుకున్నాడు. క్యారెక్టర్లతో హీరోగా తనకంటూ ప్రత్యేతను చాటుకోవాలని తొలి సినిమా నుంచి ప్రయత్నాలు చేస్తున్న ఆశిష్ తాజాగా మన కల్చర్‌ని రిప్రజెంట్ చేసే కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ మూవీకి ఆదిత్య రావు గంగసాని దర్శకత్వం వహిస్తుండగా ఇందులో ఆశిష్ అత్యంత సహజత్వంతో సాగే స్ట్రీట్ డ్రమ్మర్‌గా నేటీవిటీకి చాలా దగ్గరగా ఉన్న క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. ఆశిష్ మూడవ ప్రాజెక్ట్‌గా తెరపైకి వస్తునక్న ఈ మూవీని దిల్ రాజు, శిరీష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. విభిన్నమైన కథ, కథనాలతో ఆశిష్‌ని హీరోగా, నటుడిగా నిలబెట్టే రూటెడ్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్‌ని మేకర్స్ గురువారం విడుదల చేశారు. హీరో ఆశిష్ పుట్టిన రోజుని పురస్కరించుకుని ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్‌ని విడుదల చేశారు. ఈ చిత్రానికి 'దేత్తడి' అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. ఇక ఫస్ట్ లుక్‌లో హీరో ఆశిష్ టైటిల్‌కు తగ్గట్టుగానే మాసీవ్ క్యారెక్టర్‌లో స్ట్రీట్ డ్రమ్మర్‌గా కనిపించడంఅందరిని ఆకట్టుకుంటోంది. ఆశిష్ మాసీవ్ లుక్‌లో డ్రమ్మర్‌గా కనిపిస్తున్న తీరు ప్రాజెక్ట్‌పై అందరిలోనే ఆసక్తిని రేకెత్తిస్తోంది. టైటిల్‌తో పాటు క్యాప్షన్ కూడా ఇంట్రెస్ట్‌ని క్రిమయేట్ చేస్తోంది. 'గాడ్ ఘటీతో ఘటీ మగర్ నవాబి నా ఘటీ' అనే క్యాప్షన్‌ని చూస్తుంటే ఈ సారి ఆశిష్ పక్కా రూటెడ్ స్టోరీతో రా కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని స్పష్టమవుతోంది. అంతే కాకుండా ఆశిష్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్, క్యాప్షన్‌ని బట్టి ఈ మూవీ పక్కా తెలంగాణ స్లాంగ్‌తో సాగుతుందని తెలుస్తోంది. తెలంగాణ నేపథ్య కథలతో విజయాలు అందుకుంటున్న దిల్ రాజు మరో సారి అదే స్లాంగ్‌ని, అదే నేపథ్యాన్ని ఆశిష్ కోసం ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. ఇండియన్ సినిమాల్లో ఇంత వరకు ఎవరూ టచ్ చేయని నేపథ్యంలో రానున్న ఈ మూవీ ఆశిష్‌కు హీరోగా సరికొత్త ఇమేజ్‌ని అందించడం ఖాయం అని మేకర్స్ భావిస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో విభిన్నమైన కథగా రూపొందనున్న ఈ మూవీ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.



# ఏలేశ్వరం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులు



.ఏలేశ్వరం(విజయ సారధి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంథాలయశాఖ సంచాలకులు ఎ.కృష్ణ మోహన్ ఆదేశముల తో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయం ఏలేశ్వరం నందు శనివారం 6వ రోజు వేసవి విజ్ఞాన తరగతులకు. 8.00నుండి.9.00 గం. వరకు కథలు చదువుట కథలు వ్రాయుట 9.15నుండి 10.గంవరకు పద్యాలు చదువుట ,చెప్పుట 10.15 నుండి 11.గం వరకు చిత్రలేఖనం. పాటలు నృత్యాలు మొదలగు ఉపాద్యాయులు ఎం.త్రిమూర్తులు, లైబ్రరీయన్ కవికొండలసత్యనారాయణ తదితరులు తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు 40 మంది పాల్గొన్నారు

# అమరావతిని భ్రమరావతి చేసిన బాబు

### మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు



గుంటూరు,మే3: అమరావతి పునః ప్రారంభ సభలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అసత్యాలు చెప్పారని మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. అమరావతి ఒక అంతులేని కథ.. అమరావతి నిర్మించడంలో చంద్రబాబు అట్టర్ ప్లాప్ అయ్యారు అని మండిపడ్డారు. అమరావతి కోసం గత చంద్రబాబు ప్రభుత్వంలో 41 వేల కోట్లకు పైగా టెండర్లు పిలిచి 5500 కోట్లు ఖర్చు చేశారు.. గత ఐదు సంవత్సరాల చంద్రబాబు పాలనలో అమరావతి భ్రమరావతి అయింది.. అందుకే చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించారు అని ఆయన తెలిపారు. 10 సంవత్సరాలు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా విభజన చట్టంలో అవకాశం కల్పించారు.. చంద్రబాబును అక్కడ తంతే ఇక్కడికి వచ్చి పడ్డాడు.. లక్ష కోట్లతో అద్భుతమైన నగరాన్ని నిర్మించడానికి మన రాష్ట్రలో ఆర్థిక వనరులు ఉన్నాయా అని ప్రశ్నించారు. చంద్రబాబు అమరావతి పేరుతో అందరిని ముంచేశారని అంబటి రాంబాబు అన్నారు. ఇక, భూములు ఇచ్చిన రైతులకు చంద్రబాబు అభివృద్ధి చేసిన ప్లాట్లు- కూడా ఇవ్వలేకపోయారు అని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. అమరావతి విధ్వంసం చేసిన వ్యక్తి చంద్రబాబు.. మేము అన్ని వాస్తవాలు చెబుతున్నాం.. జగన్ అమరావతిని అభివృద్ధి చేద్దామంటే కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారు.. చంద్రబాబు అమరావతి సెల్ఫ్ స్టసైనబుల్ నగరం అని చెప్తున్నారు.. సెల్ఫ్ స్టసైనబుల్ నగరానికి 52 వేల కోట్లు- ఎందుకు అప్పు చేశారు.. జగన్ అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని తప్పుడు ప్రచారం చేశారు.. గత చంద్రబాబు ప్రభుత్వంలో అమరావతిలో శాసనసభకు రూ. 2271 కోట్లు- -టె-ండర్ పిలిస్తే ఇప్పుడు దాన్ని అంచనాలు పెంచారు.. ఇప్పుడు శాసనసభ నిర్మాణానికి రూ. 4689 కోట్లు- అంచనాలు పెంచి -టె-ండర్ల పెంచుతున్నారు.. అమరావతి పేరుతో అప్పులు తెచ్చి చంద్రబాబు దోచుకుంటు-న్నాడు.. ఒక కిలోమీటర్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు- ఖర్చు చేస్తున్నారు.. వర్షం పడితే అమరావతి పరిస్థితి ఏంటో అందరికీ తెలుసు అని అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.

# తొలిసారి వచ్చినప్పుడు మట్టి, నీరు

### మలిసారి చాక్లెట్ ఇచ్చి చేతులు దులుపుకున్న మోడీ

### ప్రధాని పర్యటనపై మాజీమంత్రి కారుమూరి ఎద్దేవా

భీమవరం,మే3: ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సెటైర్లు వేశారు.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రధాని మోడీ అమరావతికి వచ్చారని గుర్తుచేశారు.. అయితే తొలుత అమరావతి శంకుస్థాపనకు తొలిసారి వచ్చినప్పుడు నీరు – మట్టి తీసుకొచ్చారు.. ఈసారి ఏదో ఇస్తారని ఆశించాం.. కానీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కి చాక్లెట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇక, సివిల్ స్లపై మినిస్టర్ నాదెండ్ల మనోహర్.. రైతు దగ్గర నుంచి ప్రతి ధాన్యం గింజ కూడా కొనాలని డిమాండ్ చేశారు కారుమూరి.. అలా కొనని పక్షంలో రైతులు వెంట ఉండి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. రైతులకు చిరిగిపోయిన సంచులు ఇచ్చి ఏం చేద్దాం అనుకుంటున్నారో చెప్పండి.. చిరిగిపోయిన సంచలిచ్చి రైతులకు ఏమి చేస్తారు అని మండిపడ్డారు మాజీ మంత్రి కారుమూరు నాగేశ్వరావు.. కాగా, అమరావతిలో ఏర్పాటు- చేసిన సభలో ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కి ప్రధాని మోడీల మధ్య ఓ ఆసక్తికర సన్నివేశం చోటు-చేసుకున్న విషయం విదితమే.. సభా వేదికపై ముఖ్య నేతలందరూ కూర్చొని ఉండగా.. ప్రధాని మోడీ.. ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ను దగ్గరకు పిలవడంతో.. పవన్ హడావిడిగా ఆయన దగ్గరికి వెళ్లారు.. తర్వాత ప్రధాని తన వద్ద ఉన్న చాక్లెట్ ను తీసి పవన్ కల్యాణ్‌కు ఇవ్వడంతో వేదికపై ఉన్న వారితో పాటు, సభ ప్రాంగణంలో ఉన్న వారి మధ్య నవ్వులు పూసాయి.. చాక్లెట్ ఇచ్చిన తర్వాత.. మొదట ప్రధాని, సీఎం చంద్రబాబు నవ్వారు. ఆ తర్వాత పవన్ కల్యాణ్ కూడా చేతిలో ఉన్న చాక్లెట్ ను చూసి వారితో కలిసి నవ్వేశారు. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న విషయం విదితమే..

# రాహుల్ గాంధీ గారి కృషి వల్లనే కులగణన

### సిటీ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాష

కర్నూలు(విజయ సారథి):జాతీయ కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ ఒత్తిడితోనే కులగనన జరిగిందని కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష తెలియజేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ చిత్రపటమునకు పాలాభిషేకం చేసిన అనంతరం జిలాని భాష మాట్లాడుతూ పార్లమెంట్లో బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందో కులగన చేపట్టాలని రాహుల్ గాంధీ ప్రభుత్వం పై ఒత్తిడి చేయడం వల్ల జరిగిన పరిణామమని ఇది చాలా పెద్ద విషయం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టారు. పార్లమెంట్లో మోడీ పై ఎక్కువ ప్రెజర్ పెట్టి కులగనన చేపడితేనే అందరికీ న్యాయం జరుగుతుందని బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో చేశారని కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తన నిర్ణయాన్ని ప్రకటించడం జరిగిందని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరుగుతుందనీ ఇదే కులగనన ఎటువంటి భేదాలు లేకుండా దేశమంతా చేపడితే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు ఎంతో బాగుపడతారని వారికి అందరికీ న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా జిలాని భాష తెలియజేశారు. అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ భారతదేశంలో ఎన్ని కులాలు ఉన్నాయి అందులో బీసీలు మూడు కులాలు ఉన్నాయనీ ఈ బీసీలలో కులగనన జరగాలని రాహుల్ గాంధీ పార్లమెంట్లో ఇండియా కూటమి తరపున రాహుల్ గాంధీ ఒత్తిడి తీసుకురావడం అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి అక్కడ కులగనన చేపట్టడం జరిగిందనీ రాహుల్ గాంధీ పార్లమెంట్లో కూటమి




తరపున కులగనన జరగాలి అని చెప్పే ఈరోజున బిజెపి పార్టీ కులగనన చేపడతాం అని చెప్పడం జరిగిందనీ అదేవిధంగా రేపు ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్లో కులగనన చేపడతాం అని చెప్పాలని అదేవిధంగా బిజెపి ప్రభుత్వం తొందరగా కులగనన చేపడితే బాగుంటుందని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేదంటే బీహార్లో రేపటి ఎలక్షన్ల కోసమే ఈ డ్రామా ఆడుతున్నారని అనుకుంటారు కాబట్టి బిజెపి ప్రభుత్వం వెంటనే కులగనన చేపట్టాలని ఈ సందర్భంగా అనంతరత్నం మాదిగ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యన్ సి బజారన్న, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల కాంగ్రెస్ నాయకులు షేక్ రియాజుద్దీన్, డబ్ల్యూ సత్యరాజు, అబ్దుల్ హై,అభి నాయుడు ఐ ఎన్ టి యు సి ప్రతాప్ ఆనందం ఆశీర్వాదం మొదలగు వారు పాల్గొన్నారు.

# మద్దతు ధరలు లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు

### రైతుల ఆందోళనలను పట్టించుకోని చంద్రబాబు

### ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు

అమరావతి,మే3:రాష్ట్రంలో కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడును సీఎం చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టు-బడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు.. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ధర్మమేనా? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఇక, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరు శేనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు.. ఇది న్యాయమేనా? అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మిర్చి విషయంలో కూడా చంద్రబాబు రైతులను



నమ్మించి మోసం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు.. క్వింటాకు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా రైతన్నలను మభ్యపెట్టారని తెలిపారు. అన్నం పెట్టే రైతులకు కూటమి ప్రభుత్వం సున్నం రాసిందన్నారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు- పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు- ఖర్చు చేశాం.. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నామన్నారు. మీరు కొత్తగా ఏం చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా?.. పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు- కేటాయించడం దారుణమని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అయితే, ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే.. ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు-గా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. జనాభాలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారి తీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? అని ప్రశ్నించారు. కాగా, వెంటనే కూటమి ప్రభుత్వం తరపున మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# యువతి హంతకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

### న్యాయం చేయాలంటూ బంధువుల ఆందోళనతో ఉద్రిక్తత

విజయవాడ,మే3: ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఉద్రిక్తత నెలకొంది.. ఇటీవల ఏ కొండూరు గ్రామానికి చెందిన వెంపాటి మధుమిత (22) అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు.. విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని ప్రాణాలు వదిలారు.. మృతురాలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ ఉండేది.. మృతురాలు మధుమిత అమ్మమ్మ గారి ఊరు తెల్లదేవరపల్లి గ్రామం కాగా.. విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన బొల్లిపోగు ప్రతాప్ అనే వ్యక్తి తమ కూతురిని తీసుకెళ్లి చంపి ఉరి వేసినాడని ఆమె తల్లిదండ్రులు వెంపాటి పాపారావు, లావణ్య ఆరోపిస్తున్నారు దీంతో, ప్రతాప్‌ని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు..అయితే, ప్రతాప్‌పై సరైన సెక్షన్స్ నమోదు చేయకుండా కేసు పెట్టారని.. ప్రతాప్ పై మర్డర్ కేసు నమోదు చేయాలంటూ తిరువూరు ప్రధాన రహదారిలో ఆందోళనకు దిగారు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు.. మధుమితకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు.. దీంతో.. రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి.. న్యాయం చేసేవరకు కదిలేదు లేదని పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు మధుమిత కుటుంబ సభ్యులు, బంధువులు.. అయితే, రోడ్డుపై బైఠాయించిన వారిని లాగేయడంతో ఇరువురి మధ్య తోపులాట, వాగ్వాదంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది.. ఇక, మధుమిత కుటుంబ సభ్యులను పోలీసు స్టేషన్ కి తరలించారు పోలీసులు.. మరోవైపు.. చనిపోవడానికి మధుమిత సెల్ఫీ వీడియో తీసుకోవడం.. అది బయటకు వచ్చింది.. నన్ను మా నాన్న చాలా బాగా చూసుకున్నాడు.. నా వల్ల ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు అంటూ.. సెల్ఫీ వీడియోలో పేర్కొంది.

# పలు ఆస్పత్రులకు సూపరింటెండ్‌ల నియామకం

అమరావతి,మే3: రాష్ట్రంలోని పలు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వుల జారీ చేసింది. మొత్తం ఐదు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, ఆరు మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ నియమితులయ్యారు. ఒంగోలు జీజీహెచ్, శ్రీకాకుళం జీజీహెచ్, విజయవాడ జీజీహెచ్, తిరుపతి జీజీహెచ్, మచిలీపట్నం జీజీహెచ్‌లకు కొత్తగా సూపరింటెండెంట్‌ల నియామకం జరిగింది. ఏసీఎస్ఆర్ కాలేజ్, కాకానాడ జీఎంసీ, నంద్యాల జీఎంసీ, కడప గవర్నమెంట్ కాలేజ్, స్విమ్స్ మెడికల్ కాలేజ్‌కు ప్రిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# అమరావతికి శ్రీకారం శుభసూచకం

### మంత్రి కొండపల్లి శ్రీనివాసరావ్ఫు

విజయనగరం,మే3: వేల కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణానికి నాంది పలకడం శుభ పరిణామం జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయి పదేళ్లు అయినా రాజధాని విషయంలో వెనకబడి ఉన్నామని అన్నారు. గత పాలకులు రాజధానిని నిర్వీర్యం చేశారు.. ముందు చూపుతో అమరావతి అభివృద్ధికి భారీ ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. రాజధానితో పాటు- ప్రతి జిల్లా అభివృద్ధి కోసం పని చేస్తున్నాం.. రాష్ట్రంలో పరిపాలన సెంట్రలైజ్ చేస్తున్నామని మంత్రి శ్రీనివాసరావు తెలిపారు. ఇక, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమంను రెండు కళ్లలా చూస్తున్నారు అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చెప్పుకొచ్చారు. ఇప్పటికే 11 ఎమ్ ఎస్ ఎం ఈ పార్కులు ప్రారంభించాం.. మరో 39 పార్కులు పనులకు నిధులు సిద్ధం చేశాం.. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని తేల్చి చెప్పారు.

# విశాఖ జంట హత్యల కేసును ఛేదించిన పోలీసులు

### హంతకుడు ప్రన్నకుమార్ మిశ్రా అరెస్ట్

### డబ్బుకోసమే హత్యచేసినట్లు సిపి వెల్లడి

విశాఖపట్టణం,మే3( విశాఖలో కలకలం రేపిన దువ్వాడ జంట హత్యల కేసును పోలీసులు ఛేదించారు.. దువ్వాడ పీఎస్ పరిధిలో జరిగిన వృద్ధ దంపతుల డబుల్ మర్డర్ కేసులో నిందితుడ్ని అరెస్ట్ చేశారు. అప్పు తీర్చాలని అడిగినందుకు యోగేంద్ర బాబు, లక్ష్మీల హత్య చేసినట్లు విచారణలో తేల్చారు ఆర్థిక లావాదేవీలతో పాటు- వివాహేతర సంబంధం కూడా కారణమని గుర్తించారు.. నిందితుడు ప్రసన్న కుమార్ మిశ్రా.. హత్యకుగురైన లక్ష్మీతో వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి విస్తు పోయే నిజాలు వెల్లడించారు.. ఈ కేసులో అంతర్జాతీయ స్థాయిలో నేరాలకు పాల్పడ్డ వ్యక్తి నిందితుడిగా గుర్తించాం అన్నారు. హత్యలకు వివాహేతర సంబంధమే కారణమని తేల్చిన పోలీసులు... నిందితుడు ప్రసన్న కుమార్ మిశ్రాకు యోగి బాబు దంపతులతో కొన్ని ఏళ్లుగా పరిచయం.. మిశ్రా భార్యకు లక్ష్మీతో స్నేహం ఉండేది.. అయితే, కోవిడ్ సమయంలో మిశ్రా భార్య మృతి చెందడంతో.. అనంతరం లక్ష్మీతో సన్నిహితంగా మెలిగాడు మిశ్రా.. నిందితుడు ఒడిశా రాష్ట్రం పూరీకి చెందినవాడిగా గుర్తించారు.. 2012లో దుబాయిలో ఓ జ్యువెలరీ షాప్ లో పని చేస్తూ దొంగతనం చేస్తూ పట్టుబడ్డ మిశ్రా.. 5 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించి.. ఇండియాకు తిరిగి వచ్చాడు.. అయితే, అప్పులు పెరిగిపోవడంతో.. ఐదు లక్షల రూపాయల అప్పు తీర్చటానికి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు నిందితుడు.. లక్ష్మి మృతదేహం నుండి 4.5 తులాల బంగార ఆభరణాలు, స్కూటీ- దొంగలించాడు.. దొంగలించిన సొత్తును పూరీలో అమ్మి సొమ్ము చేసుకున్నాడని.. నిందితుడు వద్ద నుండి నాలుగు లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని.. ఈ కేసు ఛేదించటానికి 10 బృందాలు నియమించినట్లు విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు..

# వివాహేతర సంబంధంతో హత్య

### దాకమర్రి వివాహిత హత్య కేసు ఛేదించిన పోలీసులు

విశాఖపట్టణం,మే3(ఆర్ఎన్ఎ): భీమిలి మండలం దాకమర్రి వివాహిత హత్య కేసును కూడా పోలీసులు ఛేదించారు.. హత్య చేసిన క్రాంతి కుమార్ ను అరెస్టు చేశారు.. మొత్తం 6 బృందాలుగా ఏర్పడి కేసును కొలిక్కి తీసుకొచ్చారు.. విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ.. మృతురాలు వెంకటలక్ష్మి కి క్రాంతి కూమార్ కు వివాహేతర సంబంధం ఉన్నట్టు తేలిందన్నారు.. క్రాంతి కూమర్ కు అప్పటికే ఇద్దరు భార్యలు ఉన్నారు.. క్రాంతి కూమార్ రెండో భార్యతో మృతురాలి ఇంటి పక్కన ఉండే వాడు.. కాంత్రికూమార్ కు మృతురాలికి మధ్య స్నేహం కుదిరింది... క్రాంతి కూమార్ మృతురాలు వెంకటలక్ష్మితో వివాహేతర సంబంధం ఏర్పడడంతో రెండో భార్యతో వెంకటలక్ష్మికి గొడవలు జరిగాయి.. ఈ నేపథ్యంలో రెండో భార్యను వేరే బ్లాక్ కు మార్చాడు.. అయినా వెంకటలక్ష్మి తో వివాహేతర సంబంధం కొనసాగించాడు .. ఈ విషయంలో మొదటి భార్య రెండో భార్యతో తరచు గొడవలు జరిగాయి.. మరో వైపు వెంకటలక్ష్మి తనతోనే ఎక్కువ సేపు గడపలని.. తనతోనే ఉండాలని ఒత్తిడి తీసుకొచ్చింది.. దీనితో ఎలాగైన వెంకటలక్ష్మిని వదిలించుకోవాలని చంపాలని నిర్ణయం తీసుకున్నాడు.. వెంకటలక్ష్మిని బయటకు వెళ్లదామని తీసుకెళ్లాడు..

## ఆర్థిక ఉగ్రవాధి, జైలుకెళ్లి, బెయిల్పై బయట ఉన్న జగన్ కింద పనిచేయుచున్న వై.సి.పి. నాయకులకు సిగ్గు, లజ్జా ఉందా? :సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కర్నూలు(విజయ సారథి):తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని లక్షల కోట్ల ప్రజాదనాన్ని దోచేసి 16నెలలు జైలు జీవితం గడిపి బెయిల్పై బయట ఉన్న ఆర్థిక నేరస్తుడు వై. యస్. జగన్మోహన్రెడ్డి నాయకత్వం కింద పనిచేయుచున్నటువంటి వై.యస్.ఆర్.సి.పి. నాయకులకు సిగ్గూ లజ్జా ఉందా? అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు సూటిగా ప్రశ్నించారు. ఈ రోజు వారు తెలుగుదేశంపార్టీ నగర అధ్యక్షులు, పార్టీ కార్పోరేటర్లతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా మీడియా ప్రదినిధుల సమావేశంలో వారు మాట్లాడటం జరిగినది.కర్నూలు మేయర్ మాట్లాడిన అంశంపై పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, కార్పోరేటర్లు కె. పరమేష్, జకీయాఅన్సారి, క్రాంతి కుమార్, ఖండించారు. కులంపేరుతో దూషించినందువల్లనే తాను యస్.సి, యస్.టి. అట్రాసిటీ కేసు పెట్టిన విషయాన్ని కార్పోరేటర్ క్రాంతికుమార్ తెలిపారు. .ఈ కారక్రమంలో యస్. అబ్బాస్, బి. రామాంజనేయులు, యస్. పామన్న, పి.హనుమంతరావు చౌదరి మొదలగు వారు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్ మేళా పోస్టర్లుఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ : డా.ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి(విజయ సారథి):శనివారం సాయంత్రం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మెగా జాబ్ మేళా పోస్టర్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, సంబందిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్




ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో 08-05-2025 తేదీన అనగా గురువారం తిరుపతి లోని గీతం స్కూల్, భవాని నగర్ సర్కిల్ నందు జరగబోయే మెగా జాబ్ మేళా కొరకు చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్, మరియు చెన్నైలోని 16 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియో గపర్చుకోవాలన్నారు.ఇందులో భాగ ంగా జిల్లాలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా మరియు ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటం ్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని తెలిపారు. రిజిస్ట్రేషన్ లింకు: h__p‹:// https://naipunyam.ap.gov.in/user-registration జిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 07-05-2 025. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు.ఇతర వివరములు కొరకు సంప్రదించండి: 8143576 866,9177508279, 9988853335.(కాల్ సెంటర్) గమనిక: మెగా జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపి తో ట్రైనీ (ుతీజీతినివవ ఖీవణతిబబితీజీబితినీని) రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఏ, టి .ఎన్ .శోభన్ బాబు, జనరల్ మేనేజర్ డిఐసి పి. సుధాకర్, జెడ్ ఎమ్ ఏపీఐఐసి విజయ్ భారత్ రెడ్డి, డిడి సోషల్ వెల్ఫేర్ విక్రమ్ కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం యూనిట్ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక



ఏలేశ్వరం(విజయ సారథి): కాకినాడ జిల్లా ఏలేశ్వరం యూనిట్ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యవర్గం రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి. ఎస్. ఎస్. ఎన్. పి. శాస్త్రి ముఖ్యఅతిథిగా పాల్గొని శనివారం ఏలేశ్వరం ఈ కన్వర్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా చాగంటి నర్సింగరావు, కార్యదర్శిగా మామిడి రాము, ట్రెజరర్ గా చాగంటి సుబ్రహ్మణ్యం, కార్యవర్గం సభ్యులుగా వడ్డీ ప్రభుదాస్, ఏలేటి శ్రీనివాస్, కోక రాజేశ్వరి తదితరులు నియమించారు. అనంతరం రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి .ఎస్.ఎస్. ఎన్. పీ. శాస్త్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తున్నామని వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నామని అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు శాస్త్రి తో పాటు కాకినాడ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కే. పద్మనాభం మరియు నూతనంగా ఎన్నికైన యూనిట్ సభ్యులను ఏలేశ్వరం రిటైర్డ్ సంఘం యూనిట్ అధ్యక్షులు చాగంటి నర్సింగరావు ఆధ్వర్యంలో సాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం యూనిట్ రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం అభివృద్ధి చెందుతుంది:రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

### హిందూపురంలో 85వ వాసవి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి టి.జి భరత్ రెండున్నర కేజీల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి బంగారు విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి



హిందూపురం(విజయ సారథి):హిందూపురం నియోజకవర్గాన్ని తమ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేయనుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. హిందూపురంలో నిర్వహించిన 85వ వాసవి మాత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులతో కలిసి ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో రెండున్నర కేజీల బంగారంతో తయారుచేసిన వాసవి కన్యకా పరమేశ్వరి మాతా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రెండున్నర కేజీల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి బంగారు విగ్రహం రూ.3 కోట్లు ఖర్చు చేసి తయారు చేయడం చాలా సంతోషకరమన్నారు. విగ్రహం తయారుచేసేందుకు సహకరించిన దాతలందరినీ ఆయన అభినందించారు. ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని మంత్రి టి.జి భరత్ చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఆర్యవైశ్యులంటే ప్రత్యేక అభిమానం అని చెప్పారు. వాసవి అమ్మవారి ఆత్మార్పణ రోజుని తమ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు కూడా తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందువరుసలోనే ఉంటారన్నారు. ప్రజలకు ఏదైనా ఆపద వస్తే సహాయం చేసేందుకు ఆర్యవైశ్యులు ముందుంటారన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయాల్లో కూడా ఆర్యవైశ్యులు రాణించాలని మంత్రి చెప్పారు. ఆర్యవైశ్యులకు ఎలాంటి సహకారం కావాలన్నా తాను ముందుంటానని హామీ ఇచ్చారు. దివంగత నాయకుడు రోశయ్య తర్వాత ఆర్యవైశ్యులకు పెద్ద దిక్కుగా తన తండ్రి టి.జి వెంకటేష్ ఉన్నారన్నారు. తిరుపతిలో సీతమ్మవారి ట్రస్టు భూములను కాపాడేందుకు టి.జి వెంకటేష్ ఎంతో కృషి చేశారన్నారు. తమ కుటుంబంపై ప్రేమ చూపిస్తున్న ఆర్యవైశ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎప్పటికీ ఆర్యవైశ్యుల ఆశీర్వాదాలు తమపై ఉండాలని ఆయన వారిని కోరారు. ఇక ప్రతి ఒక్కరూ గోసేవ చేయాలని టి.జి భరత్ చెప్పారు. గోమాత దీవెనల వలనే తాను ఈ స్థాయిలో ఉన్నానన్నారు.హిందూపురం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ ఉండటం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. లేపాక్షికి సంబంధించిన భూముల సమస్య తీరి ఇక్కడకు భారీగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రి టి.జి భరత్ తెలిపారు. బెంగుళూరు విమానాశ్రయానికి దగ్గరగా ఈ ప్రాంతం ఉందని, తమ కూటమి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు పెద్ద ఎత్తున సహకారం అందివ్వడం వలన హిందూపురానికి పరిశ్రమలు తప్పకుండా వస్తాయన్నారు. కార్యక్రమంలో భాగంగా బంగారు విగ్రహం తయారుచేసేందుకు సహకరించిన దాతలను ఆయన సన్మానించారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పారపు రజని, ఆర్యవైశ్య సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జె.పి.కె రాము, ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారుడు పోతుల సురేష్, ఆర్యవైశ్య నాయకులు రామ్ కుమార్, సిరిగుప్ప వెంకటేష్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

### జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్.

నంద్యాల(విజయ సారథి):ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వుందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటివరకు 5000 మెట్రిక్ టన్నుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తర్వాతనే జొన్నలు అన్లోడింగ్ కి తీసుకొచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండా జొన్నలు తీసుకొస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్ మరియు పొలం పాస్ బుక్ ను కచ్చితంగా తీసుకురావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెన్సీ వారికి ఇచ్చి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వెహికల్స్ ని అన్లోడింగ్ గోడౌన్ కి తీసుకొని వచ్చి రెండు మూడు రోజులు నిరీక్షించవద్దని జేసీ తెలిపారు. రైతులెవ్వరు అపోహలకు గురికావద్దని నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న ప్రతి రైతు జొన్నలను కొనుగోలు చేస్తామని జేసీ వివరించారు.



## పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

### తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలి:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల(విజయ సారథి):పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి రాయలసీమ జోన్ లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేసిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. డిఈఓ జనార్ధన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, డిసిఓ శ్రీదేవి, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి మాసంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 81 శాతం ఉత్తీర్ణత సాధించి రాయలసీమ జోన్ లోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేసిన విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసించారు. పదవ తరగతి పరీక్షలు ఏ ఉత్సాహంతో చదివి ఉత్తీర్ణులయ్యారో అదే ఉత్సాహం, తపనతో జీవితంలో ఆఖరి మెట్టు వరకు కొనసాగించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. పదవ తరగతి ఉత్తీర్ణతతోనే మురిసిపోకుండా భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షలలో విజయాలు సాధించేందుకు నిరంతర సాధన చేపట్టాలన్నారు. మన దేశంలో నిర్వహించే రాష్ట్ర, జాతీయ పరీక్షలపై విద్యార్థులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలతో పాటు, రాష్ట్రం, దేశంలో జరుగుతున్న అన్ని అంశాలపై అవగాహన కలిగి వుంటూ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు.పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విషయాలు తప్పనిసరిగా వింటే ఉత్తమ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ చెప్పారు. పెద్దలు ఎంతో అనుభవ పూర్వకంగా చెప్పే మాటలే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలకు అవసరమయ్యే వస్తువులు, పాఠ్యపుస్తకాలు తల్లిదండ్రులే సమకూరుస్తారని ఆడంబర వస్తువులు కావాలని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టవద్దని పిల్లలకు బోధించారు. జిల్లాలో ఇంకా 19 శాతం విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణత సాధించలేకపోయారని... కారణాలు విశ్లేషించుకుని త్వరలో రాబోయే సప్లిమెంటరీ పరీక్షల్లో పాస్ అయ్యే విధంగా చదివించి మెలకువలు నేర్పించాలని ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఆనందం అధికంగా ఉంటుందని ఉంటుందని అందుకు విద్యార్థులు సహకరించాలన్నారు.అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేసి అభినందించారు. అదే విధంగా వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

## హైకోర్టు జడ్జీలను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



కడప(విజయ సారథి):వైఎస్ఆర్ కడప జిల్లా కోర్టు ఆవరణలో శని, ఆదివారాల్లో జరుగుతున్న జ్యుడిసియల్ వర్క్ షాప్, జ్యుడిసియల్ కాన్ఫరెన్స్ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవ రాష్ట్ర హైకోర్టు జడ్జీలు శ్రీ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, శ్రీ బి.వి.ఎల్.ఎన్. చక్రవర్తి లను శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. వారితో పాటు కడప జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి డా. సి. యామిని, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ లు గౌరవ హైకోర్టు జడ్జీలను కలిశారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com